## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ డెడ్‌లైన్

రైతు భరోసా నిధులకు సంబంధించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ డెడ్ లైన్ విధించారు. అధికారంలోకి వచ్చి ఏడాదైనా రైతు భరోసా ఎక్కడ? అని ప్రశ్నించారు. రైతు కూలీలకు ఇస్తామన్న నిధులు ఏమయ్యాయో చెప్పాలన్నారు. ఈ నిధులకు సంబంధించి ప్రభుత్వానికి సంక్రాంతి వరకు డెడ్ లైన్ విధిస్తున్నట్లు చెప్పారు.

# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

## తెలంగాణలో ఆర్థిక సంక్షోభం...

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుతో ఆర్థిక సంక్షోభం నెలకొనే ప్రమాదం పొంచి ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఏడాది అవుతున్నా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు.దీనిని నిరసిస్తూ 6 అబద్దాలు, 66 మోసాలు పేరుతో బీజేపీ కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు.

సూర్యాపేట | ఆదివారం | 8-12-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 302 | పేజీలు: 4 | వెల: రూ.1/-


# కేసీఆర్ ఏనాడైనా ప్రతిపక్ష పాత్రను పోషించారా?



**గెలిస్తే ఉప్పొంగడం... ఓడితే కుంగిపోవడం కేసీఆర్ స్థాయికి తగదు**

- కేసీఆర్ ఓడిపోగానే ఫాంహౌస్‌కు వెళ్లిపోయారని విమర్శ
- గాలి బ్యాచ్‌ను తమ పైకి వదిలారని ఆగ్రహం
- నల్గొండలో విరుచుకుపడిన రేవంత్ రెడ్డి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్7,(నిజం చెపుతాం) ఈ ఏడాది కాలంలో కేసీఆర్ ఏనాడైనా ప్రతిపక్ష నేతగా తన పాత్రను పోషించారా? బీఆర్ఎస్ హయాంలో తమ ఎమ్మెల్యేలను లాక్కుంటే వెనుకడుగు వేయకుండా పోరాడామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గెలిస్తే ఉప్పొంగిపోవడం... ఓడితే కుంగిపోవడం కేసీఆర్ స్థాయికి తగదన్నారు. తాను గతంలో ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ ప్రజల్లోనే ఉండి ఎంపీగా గెలిచానన్నారు. కానీ కేసీఆర్ ఒక్కసారి ఓడిపోతే కుంగిపోయి ఫాంహౌస్‌లోకి వెళ్లారని ఎద్దేవా చేశారు. నల్గొండలో నిర్వహించిన కాంగ్రెస్ విజయోత్సవ సభలో ఆయన మాట్లాడారు.కేసీఆర్ గాలి బ్యాచ్‌ను తమ పైకి వదిలి వెళ్లారని మండిపడ్డారు. ప్రభుత్వం ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినా వద్దంటున్నారని, అలా చేస్తే తెలంగాణ ముందుకు ఎలా వెళుతుందని ప్రశ్నించారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా నిధులు వేస్తామని... రైతుల ఖాతాల్లో డబ్బులు పడుతుంటే బీఆర్ఎస్ నేతల గుండెలు లబ్‌డబ్ అంటూ కొట్టుకోవాలన్నారు. రైతులు సన్నాలు పండించాలని విజ్ఞప్తి చేశారు. ఎయిర్ పోర్టుకు కూతవేటు దూరంలో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. మూసీ ప్రక్షాళన చేస్తానంటే బీఆర్ఎస్ నాయకులు వద్దంటున్నారని, కానీ అనుభవం కలిగిన కేసీఆర్ ఈ అంశంపై తన వైఖరిని చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రక్షాళన వద్దంటే బొంద పెడతారని హెచ్చరించారు.

**కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్‌కు సూచన...**

బీజేపీ నేతలు కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్‌కు తాను ఒక్కటే మాట చెబుతున్నానని, మీరు మారాలని, ఆలోచన చేయాలని సూచించారు. ఆ దొంగల దోస్తీ చేస్తే... ఆ దొంగల మాటలు పట్టుకుంటే మీరు కూడా అలాగే తయారవుతారన్నారు. మీరు దొంగల బండి ఎక్కితే మీపై ఉన్న గౌరవం కూడా పోతుందన్నారు. ఏడాది పాలనలోనే తాము రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, ప్రధాని మోదీ కానీ, కేసీఆర్ కానీ అలా చేశారా? అని ప్రశ్నించారు.తెలంగాణ ఉద్యమంలో నల్గొండ పాత్ర మరువలేనిదన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆత్మబలిదానం చేసుకున్న శ్రీకాంతచారి నల్గొండ జిల్లాకు చెందిన వాడేనన్నారు. నల్గొండలో అడుగుపెట్టినప్పుడు సాయుధ రైతాంగ పోరాటం గుర్తుకువస్తుందన్నారు. నల్గొండలో కృష్ణాజలాలు ప్రవహిస్తే ఫ్లోరైడ్ సమస్య తీరుతుందని ప్రజలు భావించారన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రారంభించిన ప్రాజెక్టులు కేసీఆర్ హయాంలో నిలిచిపోయాయని విమర్శించారు.ఉమ్మడి ఏపీ పాలనలో కంటే కేసీఆర్ పాలనలోనే నల్గొండకు ఎక్కువ అన్యాయం జరిగిందని మండిపడ్డారు. నల్గొండకు కృష్ణా జలాలు తీసుకొచ్చి నేలను సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. వరి వేస్తే ఉరేసుకున్నట్లేనని కేసీఆర్ గతంలో అన్నారని, కానీ తాము మాత్రం మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇచ్చామన్నారు. మూడ్రోజుల్లోనే రైతులకు ధాన్యం డబ్బులు చెల్లిస్తున్నట్లు చెప్పారు. అత్యధిక ధాన్యాన్ని ఉత్పత్తి చేసి తెలంగాణ రికార్డ్ సృష్టించిందన్నారు.

# కేసీఆర్‌తో తెలంగాణ తల్లి విగ్రహం రూపంపై చర్చ జరగలేదు: పొన్నం ప్రభాకర్

- ప్రభుత్వం తరపున మర్యాదపూర్వకంగా ఆహ్వానించినట్లు వెల్లడి
- విగ్రహావిష్కరణకు వస్తారా? లేదా? ఆయన ఇష్టమని వ్యాఖ్య
- సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

హైదరాబాద్,డిసెంబర్7,(నిజం చెపుతాం) తెలంగాణ తల్లి విగ్రహం రూపంపై మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో చర్చ జరగలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రభుత్వం తరఫున ఆయనను మర్యాదపూర్వకంగా ఆహ్వానించినట్లు చెప్పారు. సచివాలయంలో ఏర్పాటు చేయనున్న తెలంగాణ తల్లి విగ్రహవిష్కరణకు వస్తారా? లేదా? అనేది ఇక ఆయన ఇష్టమని వ్యాఖ్యానించారు. అది ఆయనే నిర్ణయించుకుంటారని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం తరఫున ఈ నెల 9న జరగనున్న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు కేసీఆర్‌ను ఆహ్వానించేందుకు పొన్నం ప్రభాకర్ వెళ్లారు. మాజీ ముఖ్యమంత్రిని ఎర్రవల్లిలోని ఆయన ఫాంహౌస్‌లో కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. ఇరువురు కాసేపు మాట్లాడుకున్నారు. ఆహ్వాన పత్రికను కేసీఆర్‌కు అందించిన అనంతరం పొన్నం మీడియాతో పైవిధంగా మాట్లాడారు.కేసీఆర్‌ను కలిసిన సమయంలో ఆయన వెంట రాష్ట్ర ప్రభుత్వ ప్రోటోకాల్ సలహాదారుడు హర్కర వేణుగోపాల్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ ఉన్నారు.



అంతకుముందు, రాజ్ భవన్‌లో గవర్నర్‌ను, దిల్‌కుషా అతిథి గృహంలో కిషన్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రాలను అందించారు.

# కాంగ్రెస్ ఎక్కడైనా ప్రాంతీయ పార్టీల పైనే ఆధారపడింది

- తెలంగాణలో మార్పు బీజేపీతోనే సాధ్యమన్న జేపీ నడ్డా
- మహారాష్ట్రలో అధికారంలోకి వచ్చాం... తెలంగాణలోనూ విజయం సాధిస్తామని ధీమా
- కాంగ్రెస్ హామీలను అమలు చేయకుండా మోసం చేస్తోందని విమర్శ

దరాబాద్,డిసెంబర్7,(నిజం చెపుతాం) దేశంలో ఎక్కడ చూసినా కాంగ్రెస్ ప్రాంతీయ పార్టీల పైనే ఆధారపడిందని, బీజేపీతో నేరుగా తలపడిన ఏ రాష్ట్రంలో కూడా గెలవలేదని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. హైదరాబాద్‌లోని సరూర్ నగర్‌లో నిర్వహించిన బీజేపీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణలో మార్పు బీజేపీతోనే సాధ్యమన్నారు. దేశంలోని 13 రాష్ట్రాల్లో బీజేపీ, 6 రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమి అధికారంలో ఉందని తెలిపారు. జమ్ము కశ్మీర్‌లో సింగిల్ గా అత్యధిక సీట్లతో విపక్షంలో ఉన్నట్లు చెప్పారు. మహారాష్ట్రలో అధికారంలోకి వచ్చామని...



తదుపరి ఎన్నికల్లో తెలంగాణలోనూ విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# ఎన్నికలు వస్తే కేసీఆర్‌దే... అధికారమని ఓ సర్వే ప్రతినిధి చెప్పారు: కేటీఆర్

- 'నమ్మి నానబోస్తే' షార్ట్ ఫిల్మ్ ప్రివ్యూకు హాజరైన కేటీఆర్
- కాంగ్రెస్ పాలనపై ప్రజలకు మనసు విరిగిందని ఓ సర్వే ప్రతినిధి చెప్పాడని వెల్లడి
- కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ బాగా పోరాటం చేస్తోందని వ్యాఖ్యలు

హైదరాబాద్,డిసెంబర్7,(నిజం చెపుతాం) ఏడాది పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు మనసు విరిగిందని, మళ్లీ ఎన్నికలు వస్తే కేసీఆర్‌దే అధికారమని ఓ సర్వే ప్రతినిధి చెప్పారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 'నమ్మి నానబోస్తే' షార్ట్ ఫిల్మ్ ప్రివ్యూ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఈరోజు తన వద్దకు ఎన్నికల సర్వేకు సంబంధించిన ఓ ప్రతినిధి వచ్చారని, కాంగ్రెస్ ఏడాది పాలన గురించి చాలా చెప్పారన్నారు. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఇప్పుడు ఎన్నికలు వస్తే ఎలా ఉంటుందో సదరు ప్రతినిధి తనకు వివరించారన్నారు.సహజంగా ఏ ప్రభుత్వం మీద అయినా మూడు నాలుగేళ్ల తర్వాత ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మీద మాత్రం ఏడాదిలోనే వచ్చినట్లు చెప్పాడని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పోరాటం బాగా చేస్తోందని, దీనిని కొనసాగిస్తే తిరిగి కేసీఆర్‌కు అధికారం దక్కుతుందని ఆయన చెప్పారన్నారు.తెలంగాణ భవన్ నిత్యం కళకళలాడుతుంటే... గాంధీ భవన్ మాత్రం బోసిపోతోందన్నారు. లగచర్ల ఘటనపై తమ లీగల్ సెల్ బృందం బాధితుల తరఫున పోరాటం చేస్తోందన్నారు. జైల్లో ఉన్న గిరిజన రైతులను తప్పకుండా విడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. లగచర్ల అంశంపై ఇప్పటికే జాతీయ మానవ హక్కుల కమిషన్, ఎస్సీ-ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.బకాయిలు ఇప్పించాలని మాజీ సర్పంచ్‌లు, తమ సమస్యలను అసెంబ్లీలో మాట్లాడాలని



ఆశా వర్కర్లు తమను కోరుతున్నారన్నారు. ఈరోజు చాలామంది తెలంగాణ భవన్‌కు వచ్చి సమస్యలను విన్నవించుకున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఇక, 'నమ్మి నానబోస్తే' షార్ట్ ఫిల్మ్ గురించి మాట్లాడుతూ... ఇది గుండెను తట్టే విధంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలు రగిలిపోతున్నారన్నారు. ప్రజల తరఫున ప్రభుత్వంపై తప్పకుండా పోరాటం చేస్తామన్నారు. మనకు అధికారం మాత్రమే పోయిందని... పోరాట చేవ, యావ మాత్రం పోలేదన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ నిలిపేయండి: హైకోర్టులో పిటిషన్

- సచివాలయ ప్రాంగణంలో విగ్రహావిష్కరణ
- విగ్రహం రూపు మార్చడంపై పిటిషనర్ అభ్యంతరం
- తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయన్న పిటిషనర్



సచివాలయంలో ఈ నెల 9న జరగనున్న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ అంశంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఎల్లుండి జరగనున్న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ జూలూరి గౌరీశంకర్ ఆ పిటిషన్‌లో హైకోర్టును కోరారు.తెలంగాణ తల్లి విగ్రహం రూపు మార్చడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. విగ్రహం రూపు మార్చడం ద్వారా తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాలను కూడా మార్చకుండా చూడాలని కోరారు.గౌరీశంకర్ దాఖలు చేసిన పిటిషన్ హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉందని తెలుస్తోంది. కాగా, సచివాలయం ప్రాంగణంలో ఈ నెల 9న కొత్తగా తీర్చిదిద్దిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. ఈ విగ్రహావిష్కరణకు ప్రభుత్వం ప్రతిపక్ష నేత, కేంద్రమంత్రులను కూడా ఆహ్వానించింది.

## ఫేమస్ బేకరీ నిప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి



హుజూర్ నగర్ డిసెంబర్ 7 నిజం చెపుతాం

యువత అన్ని రంగాలు రాణించాలి - కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతి

హుజూర్ నగర్ మిర్యాలగూడ రోడ్డులో గల ఫేమస్ బేకరీ %డ% పార్టీ హాల్ ప్రారంభోత్సవానికి కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి తో పాటు, మున్సిపల్ చైర్మన్ గెలి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ప్రారంభించి, జ్యోతి ప్రజ్వలన చేసిన కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఏదో ఒక రంగంలో వ్యాపార రీత్యా స్థిరపడి వారు లాభాలను అర్జిస్తూ , పదిమందికి సాయం అందిస్తూ వ్యాపారంలో రాణించాలని వారు ఆకాంక్షించారు, బేకరీ తయారుచేసే తిను బండారాలను క్వాలిటీకి ప్రాధాన్యత ఇస్తూ వ్యాపారం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు

## సీనియర్ కళాకారుడు దొంతగాని సత్యనారాయణ ను సన్మానించిన పాన్ ఇండియా సాంస్కృతిక సంస్థ



హుజూర్ నగర్ డిసెంబర్ 7 నిజం చెపుతాం

విజయవాడ హోటల్ ఐలాపురం కన్వెన్షన్ హాల్ నందు పాన్ ఇండియా సాంస్కృతి సంస్థ వారి ఆధ్వర్యంలో ప్రపంచ సామాజికవేత్తల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రముఖ కళాకారులను, సమాజసేవ కార్యకర్తలను,డాక్టర్లను, కార్మికులను ఘనంగా సత్కరించడం జరిగింది.హుజూర్నగర్ రంగస్థల సంక్షేమ సంఘం అధ్యక్షులు సీనియర్ కళాకారులు దొంతగాని సత్యనారాయణ ను పాన్ ఇండియా సాంస్కృతి సంస్థ వారు అద్దంకి రాజావారి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికతో పాటు సన్మాన పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ముందుగా రంగస్థలం దొంతగాని కళాబృందం ప్రదర్శించిన అద్భుతమైన నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి ప్రదర్శనను తిలకించిన ఆహుతులందరూ కళాకారులను ప్రశంసించారు.నృత్య ప్రదర్శనలు ప్రదర్శించిన కళాకారులు సిహెచ్ నాగయ్య, దొంతగాని మణిదీప్, దాసరి సుకన్య, బీరవోలు అఖిల, డాన్స్ మాస్టర్ వీరబాబులను శాలువాతో సత్కరించారు.

## హుజూర్ నగర్ తిలక్ నగర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు కోలపూడి యోహాన్ కి ఘన సన్మానం చేశారు



హుజూర్ నగర్ డిసెంబర్ 7 నిజం చెపుతాం

హుజూర్నగర్ పట్టణం తిలక్నగర్ అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు కోల్లపూడి యోహాన్ కి ఆ కాలనీ తిలక్నగర్ అంబేద్కర్ యువజన సంఘం తరఫున శాలువాతో ఘన సన్మానం చేశారుతిలక్నగర్ అంబేద్కర్ సంఘ యువకులు మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు వర్ధంతి కార్యక్రమాలు ఎంతో గనుముగా అందరినీ ఏకపరచి ఎటువంటి సందాలు లేకుండా ఎటువంటి దందాలు లేకుండా స్వచ్ఛంగా తన సొంత ఖర్చుతోనే ప్రతి సంవత్సరం ఆ మహనీయుడు కార్యక్రమాలు చేస్తున్నందున ఐదు సంవత్సరాల క్రితం అంబేద్కర్ విగ్రహాన్ని అతి తక్కువ కాలంలోనే ఏర్పాటు చేయటానికి అందరి సహాయ సహకారాలతో ముందుండి నిజాయితీగా ఏర్పాటు చేసినటువంటి యోహాన్ కి అందరూ కృతజ్ఞతలు తెలిపి అభినందించారు లిఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దలు కోల్లపూడి డేవిడ్. లచ్చుమల్ల నాగేశ్వరరావు. కోలపుడి కాంతయ్య. మామిడి కోటేశ్వరరావు. మామిడి ఇజ్రాయిల్. తిలక్నగర్ అంబేద్కర్ సంఘ యువకులులచు మల్ల హరీష్. నూక తోటి ప్రమోద్. కోల్లపూడి ఇసాక్. కోలపూడి సతీష్. గోలి రాజ్. కోల్లపూడి కమలాకర్. లచ్చుమల్ల సైదులు. మామిడి సామెల్. కుడితొట్టి నిఖిల్. కోల్లపూడి విక్రమ్. కుడితెట్టి హరీష్. పాల్గొన్నారు

## ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగలు సాధించ గుండు శ్వేత



నేరేడుచర్ల, డిసెంబర్ 7( నిజం చెపుతాం న్యూస్):

ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఒక్క ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే ఎంతో కష్టం. అలాంటి తరుణంలో కష్టపడి చదవి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి పలువురికి ఆదర్శంగా నిలిచింది నేరేడుచర్లకు చెందిన యువతి గుండు శ్వేత. మండల కేంద్రానికి చెందిన గుండు శ్రీహరి, సౌభాగ్యమ్మ దంపతుల ద్వితీయ సంతానమైన శ్వేత ఒకటి నుంచి 6వ తరగతి వరకు పట్టణంలోని క్రాంతి సూల్లో, పదవ తరగతి వరకు శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యనభ్యసించింది. అనంతరం డిగ్రీ పూర్తి చేసి హిందీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు వేసిన నోటిఫికేషన్ను సద్వినియోగం చేసుకోని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించింది. ఇటీవల టీఎస్పీఎస్సీ విడుదల చేసి జూనియర్ లెక్చరర్ ఫలితాల్లో హిందీ భాష జూనియర్ లెక్చరర్ ఉద్యోగానికి ఎంపికైంది. ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని మహాత్మ జ్యోతి బాపూలే గురకుల పాఠశాలలో పిజిటి హిందీ అధ్యాపకురాలుగా విధులు నిర్వహిస్తుంది. అంతకముందు టీసీటీగా కూడా ఎంపికైంది. ఈ సందర్భంగా శ్వేత మాట్లాడుతూ తల్లిదండ్రుల సహకారంతో పాటు భర్త నరేష్, ప్రభుత్వ ఉద్యోగులైన అక్కా, బావల సలహాలు, సూచనలతో తాను ఈవిజయాన్ని సాధించానని, జూనియర్ లెక్షరెర్ పోస్టులో విధులు నిర్వహిస్తానని తెలిపారు. వరసగా ప్రభుత్వ ఉద్యోగాలు సాదించిన ఆమెకు పలువురు అభినంద తెలిపారు.

## దిర్శించర్ల గ్రామంలో కోతుల గుంపు



కోతుల గుంపుల ఇళ్లపై దాడి చేస్తూ భయపెడుతున్నాయి.

నేరేడుచర్ల డిసెంబర్ 7( నిజం చెపు తాం న్యూస్) :

నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామపంచాయతీలో కోతులు బాంబేలు తో భయపడుతున్న ప్రజలురోజు రోజుకు గ్రామాల్లో విపరీతంగా పెరిగిపోతున్న కోతుల గుంపులతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గత కొద్ది రోజులుగా కోతులు గుంపులు గుంపులుగా గ్రామాల్లోకి రావడంతో ప్రజలు భయ భ్రాంతులకు గురవుతున్నారు. మండలంలోని దిర్శించర్ల గ్రామంలో కోతులు గుంపులుగా సంచరించడంతో చిన్నారులు వీదుల్లోకి రావాలంటే భయపడుతున్నారు. అంతే కాకుండా ఇండ్లలోకి దూరి బట్టలతో పాటు వంట సామాగ్రిని మొత్తం నాశనం చేస్తున్నాయి. ఇంటి పై రేకుపైన ఎగురుతూ గంతులు వేస్తుండడంతో ఇంట్లో నిద్రించే పరిస్థితి లేదని గ్రామస్థులు వాపోతున్నారు. ఇది ఒక్క దిర్శించర్ల గ్రామ పరిస్థితే కాదు ఏ గ్రామం చూసిన ఇదే పరిస్థితి దాపురించిందని, ఇప్పటికైన అధికారులు స్పందించి కోతుల పట్టేవారిచే వాటిని బంధించి అటవీ ప్రాంతంలో విడిచిపెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగుల శాంతియుత రిలే నిరాహారదీక్షలు



హుజూర్ నగర్ డిసెంబర్ 7 నిజం చెపుతాం

సమగ్ర శిక్షా అభియాన్ లో పనిచేయుచున్న అన్ని విభాగాలు (ఎమ్ ఐ ఎస్, ఎల్ డి ఏ, ఐ ఈ ఆర్ పి లు, సి ఆర్ పి లు, పార్ట్ టైం ఇన్స్టచెర్స్ (పి టి ఐ లు) మరియు మెసెంజర్) మండల వనరుల కేంద్రంలో రాష్ట్ర ఎస్ ఎస్ ఏ జేఏసీ అదేనుసారం,ముఖ్యమంత్రి ఇచ్చిన హామీనీ గుర్తు చేస్తూ తలపెట్టిన సమ్మె మరియు సమ్మె ఆవశ్యకతను రాష్ట్ర అధికారులకు మరియు జిల్లా అధికారులకు (డి ఈ ఓ కు) అటులనే మండల విద్యాధికారులకు రాష్ట్ర జేఏసీ,జిల్లా జేఏసీ మరియు మండలంలో పనిచేయు ఎస్ ఎస్ ఏ కాంట్రాక్టు ఉద్యోగులందరూ సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది

అందులో భాగంగానే ఈరోజు స్థానిక మండల వనరుల కేంద్రం నందు శాంతియుత నిరసన కార్యక్రమం చేయడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ ఎస్ ఏ లో దాదాపు ఇరవై సంవత్సరాల నుండి ఈ కాంటాక్ట్ పద్ధతిలోనే పనిచేయుచున్నాము మాకు ఎటువంటి ఉద్యోగ భద్రత లేకుండానే ఉన్నది.ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్ పి లు శ్రీనివాస్,గోవింద్ సి ఆర్ పి లు సైదులు,బ్రహ్మం,రమేష్, ఎల్ డి ఎ అబ్దుల్ అలీం, ఎం ఐ ఎస్ సమీనా, పి టి ఐ లు కామల్ల రాజు, పాశం శేఖర్,రవి,లక్ష్మి, ఉషా రాణి,మున్ని బేగం,విజయ లక్ష్మి,బాల సైదులు,నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు..

## కార్మికుల పక్షాన ఐఎన్టియుసి నిరంతర పోరాటం




ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగన్న గౌడ-

హుజూర్ నగర్ డిసెంబర్ 7 నిజం చెపుతాం

కార్మికుల, కర్షకుల పక్షాన ఐ ఎన్ టి యు సి నిరంతర పోరాటం చేస్తుందని ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ అన్నారు. హైదరాబాద్ నగరంలోని రవీంద్ర భారతి లో జరిగిన ఐఎన్టియుసి జాతీయ స్థాయి సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మిక హక్కుల, పని దినాల మార్పులు, కార్మిక సంక్షేమ కార్యక్రమాలు భవిష్యత్తు ఆర్థిక వ్యవస్థలో కార్మిక సంఘాల పాత్ర వంటి ప్రధాన అంశాలపై ఆయన ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై ఐ ఎన్ టి యు సి అలుపెరుగని పోరాటం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల అమర్నాథ్ రెడ్డి,యారగాని గురవయ్య,జిల్లా కార్యదర్శి చింతకాయల రాము,బెల్లం కొండ గురవయ్య,మేళ్ల చెర్వు ముక్కంటి, పాశం రామరాజు, మద్దం నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల భద్రత ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు




గరిడేపల్లి డిసెంబర్ 7 నిజం చెప్తాం:

గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం లో వ్యవసాయ శిక్షణ పొందుతున్న మల్లారెడ్డి కాలేజీ బిఎస్సి విద్యార్థినీలు ఆడపిల్లల భద్రత మరియు ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసినారు గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమం లో భాగంగా మల్లారెడ్డి యూనివర్సిటీకి చెందిన బి.ఎస్.సి వ్యవసాయ%శీ% ఈ సందర్భంగా పలువురు విద్యార్థినిలు మాట్లాడుతూ గ్రామీణ వ్యవసాయ అనుభవం పద్ధతిలో పలు సూచనలు సలహాలు అందించినారు .ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మహిళా విద్య, గౌరవం, స్వయం నిర్వాహకత, భద్రత వంటి అంశాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ మాత అరవింద పాఠశాలలో నిర్వహించారు ఈ కార్యక్రమంలోజి. అనిత, డి. అన్మిషా,సిహెచ్.వర్షిత రెడ్డి,ఈ. అశ్విని, ఎస్. దీక్షిత, జి. దివ్య, జి. లావణ్య, డి. నేహ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కోదాడ కిట్స్ కళాశాలలో ఘనంగా స్నాతకోత్సవ వేడుకలు



కోదాడ, డిసెంబర్ 07(నిజం చెపుతాం)

విద్యార్థులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలని జేఎన్టీయూ ప్రొఫెసర్ డాక్టర్ కేపి సుప్రీతి అన్నారు. శనివారం కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో 20 24 స్నాతకోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సాంకేతిక విద్యలో నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని సూచించారు. విలువలతో కూడిన విద్యను పొందాలన్నారు. కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ మాట్లాడుతూ. గ్రామీణ స్థాయి నుండి ఇంజనీరింగ్ లో గ్రాడ్యుయేట్లుగా పట్టాలు పొందడం గర్వకారణం అన్నారు. ఇదే స్ఫూర్తితో ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన సాంకేతిక విద్యను అందించేందుకే కళాశాలను స్థాపించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున్ రావు,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి గాంధీ, రామరాజు, వివిధ విభాగాధిపతులు రమేష్, నరేష్ రెడ్డి, స్రవంతి,జనార్ధన్ శివాజీ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

11

లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలి

కోదాడ, డిసెంబర్ 07 (నిజం చెపుతాం)

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన నిర్వహించే కోదాడ కోర్టులలో నిర్వహించే లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకొని, ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి , మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కే. సురేష్ కోరారు. దీర్ఘకాలంగా పెండింగ్ వున్న కేసులలో కక్షిదారులు రాజీ పడడం వల్ల వారి సమయం, ధనం ఆదా అవుతాయన్నారు. లోక్ అదాలత్ నిర్వహణ పై శనివారం కోదాడ కోర్టులో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు అధ్యక్షతన న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ పై కక్షిదారులకు న్యాయవాదులు, పోలీసులు అవగాహన కల్పించాలని సూచించారు. రాజీ పడతగిన కేసులలో ఇరు వర్గాలు రాజీ పడి తమ కాలాన్ని, ధనాన్ని ఆదా చేసుకోవకడమే కాక, వివాదాలు లేకుండా ప్రశాంతంగా ఉండాలన్నారు. లోక్ అదాలత్ ను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే. భవ్య, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, ఏపీ పీ లు సిలివేరు వెంకటేశ్వర్లు, కల్యాణి, సీనియర్ న్యాయవాదులు సాధు శరత్ బాబు, తాటి మురళీ, నాళం రాజన్న, మందా వెంకటేశ్వర్లు, కోదూరు వెంకటేశ్వరరావు, హేమలత, కోదండపాణి, దొడ్డ శ్రీధర్, జూనియర్ న్యాయవాదులు శరత్ కుమార్ , ఆవుల మల్లికార్జున్, పెద్దబ్బాయి, ఎస్ ఐ లు రంజిత్ రెడ్డి, అనిల్ రెడ్డి, ఏ ఎస్ ఐ లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హెడిఎఫ్ సి బ్యాంకు వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




కోదాడ, డిసెంబర్ 07 (నిజం చెపుతాం)

అన్ని దానాలలో కన్నా రక్త దానం గొప్పది యం యస్ విద్యా సంస్థల సీ ఈ వో యస్ యస్ రావు కోదాడ లోని హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ ఆధ్వర్యంలో శనివారం నాడు ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న యం యస్ విద్యా సంస్థల సీ ఈ వో యస్ యస్ రావు మాట్లాడుతూ రక్త దానం అన్ని దానాలలో గొప్పది అని,గత 15 సంవత్సరాలు గా బ్యాంక్ వారు సామాజిక బాధ్యతగా ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తున్నందుకు బ్యాంక్ వారిని అభినందించారు.తేజ ఫార్మసీ కళాశాల విద్యార్థులు,బ్యాంక్ సిబ్బంది నుండి 40 యూనిట్లు రక్తం సేకరించి తిరుమల బ్లడ్ బ్యాంక్ వారికి అందించారు.కోదాడ జాతీయ రహదారి పై ఉన్నందున తరచుగా రోడ్ ప్రమాదాలు జరిగినప్పుడు ఈ రక్తాన్ని బాధితులకు ఉచితంగా అందజేయాలన్నారు.తేజ ఫార్మసీ కళాశాల విద్యార్థులు రక్త దానం నకు సహకరించినందుకు వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ యు.శంకరయ్య,ఆపరేషన్ మేనేజర్ పి.జాకీర్ హుస్సేన్,బ్రాంచ్2 మేనేజర్ జె.నరేష్,తేజ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ యాదగిరి రెడ్డి,తిరుమల బ్లడ్ బ్యాంక్ సిబ్బంది మధు,కొండలు పలువురు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలి



కోదాడ, డిసెంబర్ 07 (నిజం చెపుతాం)

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన నిర్వహించే కోదాడ కోర్టులలో నిర్వహించే లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకొని, ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి , మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కే. సురేష్ కోరారు. దీర్ఘకాలంగా పెండింగ్ వున్న కేసులలో కక్షిదారులు రాజీ పడడం వల్ల వారి సమయం, ధనం ఆదా అవుతాయన్నారు. లోక్ అదాలత్ నిర్వహణ పై శనివారం కోదాడ కోర్టులో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు అధ్యక్షతన న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ పై కక్షిదారులకు న్యాయవాదులు, పోలీసులు అవగాహన కల్పించాలని సూచించారు. రాజీ పడతగిన కేసులలో ఇరు వర్గాలు రాజీ పడి తమ కాలాన్ని, ధనాన్ని ఆదా చేసుకోవకడమే కాక, వివాదాలు లేకుండా ప్రశాంతంగా ఉండాలన్నారు. లోక్ అదాలత్ ను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే. భవ్య, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, ఏపీ పీ లు సిలివేరు వెంకటేశ్వర్లు, కల్యాణి, సీనియర్ న్యాయవాదులు సాధు శరత్ బాబు, తాటి మురళీ, నాళం రాజన్న, మందా వెంకటేశ్వర్లు, కోదూరు వెంకటేశ్వరరావు, హేమలత, కోదండపాణి, దొడ్డ శ్రీధర్, జూనియర్ న్యాయవాదులు శరత్ కుమార్ , ఆవుల మల్లికార్జున్, పెద్దబ్బాయి, ఎస్ ఐ లు రంజిత్ రెడ్డి, అనిల్ రెడ్డి, ఏ ఎస్ ఐ లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రిడేషన్ల జారి ప్రక్రియ వెంటనే చేపట్టాలి



గరిడేపల్లి డిసెంబర్ 7 నిజం చెబుతాం:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రిడేషన్ల జారీ ప్రక్రియలు వెంటనే చేపట్టాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కడారి వెంకటేశ్వర్లు కోరారు. శనివారం మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాల గడువు ముగియగానే చేపట్టాల్సిన అక్రిడేషన్ల జారీ ప్రక్రియను ఎందుకు జాప్యం చేస్తున్నారో తెలపాలని కోరారు. వెంటనే ప్రెస్ అకాడమీ చైర్మన్ స్పందించి అక్రిడేషన్ల జారీ ప్రక్రియను త్వరితగతిన చేపట్టాలని కోరారు. రెండు సంవత్సరాల గడువు ముగియగానే చేపట్టాల్సిన అక్రిడేషన్ల జారీ ప్రక్రియ ఎందుకు జాప్యం చేస్తున్నారో తెలపాలని కోరారు. మీడియా రంగంలో ఎంతో అనుభవం కలిగిన ప్రెస్అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి స్పందించి అక్రిడేషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ప్రతి జర్నలిస్టుకు గౌరవ వేతనం, హెల్త్ కార్డులు అదేవిధంగా సొంత ఇంటి కళను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్. కుక్కడపు గురవయ్య. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సంద్ర శివ .విజయ్. కుర్ర గోపి. తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని అన్ని గ్రామలలో సీ.సీ. కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి.



ఎస్సై రవీంద్ర నాయక్ తెలిపారు.

నేరేడుచర్లడిసెంబర్ 7 ( నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడానికి గ్రామస్థులు ముందుకు రావాలని నేరేడుచర్ల ఎస్సై రవిందర్ నాయక్ సూచించారు. శనివారం మండలంలోని కల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, ఏదైన నేరాలు, ఘర్షనలు జరిగినప్పుడు సీసీ కెమెరాల ద్వారా నిందుతులను వెంటనే గుర్తించడానికి దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు

## సమగ్ర శిక్ష అభియాస్ కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని .సమ్మె నోటీస్ ను ఎంఈఓ సత్యనారాయణ రెడ్డి కి ఇచ్చిన కాంట్రాక్టు ఉద్యోగులు...




నేరేడుచర్ల డిసెంబర్ 7 ( నిజం చెపుతాంన్యూస్):

సమగ్ర శిక్షా అభియాన్(%ూ షూూ% )నందు కాంట్రాక్ట్ పద్ధతిన విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన సమ్మెకు సంబంధించిన నోటీసును నేరేడుచర్ల మండల సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సంఘం సభ్యులు ఎంఈఓ పి సత్యనారాయణ రెడ్డి , జడ్పీహెచ్ఎస్ నేరేడుచర్ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు జడ్పీహెచ్ఎస్ పెంచికల్ దిన్నె కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాస్ రావు కు సమ్మె నోటీసును సమర్పించడమైనది.

## నాగార్జున గ్రామీణ వికాస్ బ్యాంకులో పదోన్నతి సాయన్నకు ఘన సన్మానం



సాయన్నను సన్మానిస్తున్న మేనేజర్ ప్రమోద్ సిబ్బంది

పెన్ పహాడ్ డిసెంబర్ 07 నిజం చెపుతాం:

మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ లో గత 23 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న చిత్తలూరి సాయన్న ఉద్యోగం గత నెలలో పర్మినెంట్ కాగా పదోన్నతి పై సూర్యపేట తాళ్లగడ్డ ఏపీజీవీబీ బ్యాంక్ కు బదిలీ కావడంతో శనివారం స్థానిక బ్యాంకులో ఆయనకు ఘనంగా సన్మానం నిర్వహించారు ఈ సందర్భంగా మేనేజర్ ప్రమోద్ మాట్లాడుతూ సాయన్న అంకిత భావంతో విధులు నిర్వహించే వారని ఎక్కడ బాధ్యతలు చేపట్టిన వినియోగ దారుల మన్ననలు పొందాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ ప్రశాంత్, బ్యాంక్ మిత్రా వగ్గు సుధ,వివోయేలు చనగాని మమత,వెన్న సరిత, విజయ్,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన రాపర్తి సురేష్ గౌడ్



సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 7,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన గంటిల పద్మ అనారోగ్యంతో మరణించారు.ఇట్టి విషయాన్ని తెలుసుకొని స్ఫూర్తి కళాశాల విద్యా సంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ 5000/- ఆర్థిక సహాయం,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం చేతులమీదుగా మృతురాలి కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,చిలువేరు ముత్యాలు,ఉప్పల శ్రీను,ఎడ్ల సత్తయ్య,చిలువేరు శంకర్,సోమన బోయిన చంద్రశేఖర్,చిలువేరు వెంకులు,చిలువేలు శ్రీశైలం, తదితరులు,పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ మంచికంటి జనార్దన్ మరణం కాంగ్రెస్ పార్టీకి ఒక చీకటి రోజు



నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ మంచికంటి జనార్దన్ శనివారం అనారోగ్యం కారణంగా మృతి చేందారు. ఈ నేపథ్యంలో నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ సభ్యులు నల్ల బ్యాడ్జిలు ధరించి సంతాపం వ్యక్తం చేస్తూ,పుష్పగుచ్చము ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీకి చేసిన సేవలు గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ,కార్యదర్శి ఏపూరి సతీష్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు సర్పంచ్ వంగూరు సత్తయ్య యాదవ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఏర్పుల సుదర్శన్,తుంబాయి తండా మాజీ సర్పంచ్,జరుపుల కవిత జగన్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాచకొండ రమేష్ బాబు,జక్కిడి మెగా రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ,చిలువేరు అంజయ్య,జక్కర్తి రాజు,బొమ్మరబోయిన రవికుమార్,అంతటి ఇస్తారు గౌడ్, ఉప్పల రాజయ్య, జక్కా నాగభూషణం, శ్రీరాముల మైసయ్య,కార్లపాటి వెంకటేశం గుప్తా,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మెగావాత్ రెడ్డి నాయక్,మండల కార్యదర్శి ఉప్పల నాగరాజు,యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కొండ నవీన్ గౌడ్,గునిగంటి రాజు గౌడ్,ఉష్కాగుల సాయిబాబా,బొడ్డుపల్లి వెంకటేశం, బోయిని యాదయ్య,కట్ట రాములు,అంద యాదయ్య యాదవ్,గుండమల్ల బలరాం,పాశం ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహం పేరుతో తెలంగాణ ప్రజల ఆత్మగౌరవనికి అవమానం



బి ఆర్ యస్ రాష్ట్ర నాయకులు నీళ్ళ లింగస్వామి గౌడ్

సంస్థాన్ నారాయణపురం ,డిసెంబర్7,(నిజంచెపుతాం):

రాష్ట్ర సచివాలయం ముందు ఏర్పాటు చేసే తెలంగాణ తల్లి విగ్రహనికి తెలంగాణ ప్రజల సంస్కృతికి ఆనవాలు అయినటువంటి బతుకమ్మను లేకుండా చేసి తెలంగాణ యావత్ సమాజాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అవమానిస్తుదని బి ఆర్ యస్ రాష్ట్ర నాయకులు నీళ్ళ లింగస్వామి అన్నారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహానికి ఒక చేతిలో బతుకమ్మ బదులు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుని ఉంచారని లింగస్వామి పేర్కొన్నారు. అదే విధంగా ప్రభుత్వ తీరుని ఖండిస్తూ,ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడుతామని అన్నారు.

## తెలంగాణ మైన్స్,సాండ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేద్దాం .. రాష్ట్ర ఉపాధ్యక్షులు పందుల యాదగిరి గౌడ్



సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్7,(నిజంచెపుతాం):ఇసుక లారీ యజమానుల సమస్యలు,రాష్ట్ర ప్రభుత్వ వైఖరి అంశంపై నేడు ఎల్ బి స్టేడియం పక్కన బషీర్బాగ్ లో తెలంగాణ మైన్స్ అండ్ సాండ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర సదస్సు కు ముఖ్య అతిథులుగా తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్సీ కోదండరాం హాజరవుతారు తెలిపారు. తెలంగాణ మైన్స్ అండ్ సాండ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి దామోదర్ గౌడ్,ఉపాధ్యక్షులు పందుల యాదగిరి గౌడ్,సుర్వి లింగస్వామి గౌడ్,తుమ్మల పవన్ కళ్యాణ్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో జరుగు రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా రాష్ట్ర లారీ యజమానుల సంఘం అధ్యక్షులు మంచిరెడ్డి రాజేందర్ రెడ్డి,సామాజిక తెలంగాణ ఫ్రంట్ చైర్మన్ వెన్నపూజ పరశు రాజు,లారీ యజమానుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి సలావుద్దీన్,తెలంగాణ లారీ యజమానుల సంఘం అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్,అడ్వైజర్ దబ్బేటి రాములు గౌడ్,మల్లికార్జున్ జర్నలిస్ట్ తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి...



జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొనికెన వెంకటేష్ యాదవ్.

తుర్కపల్లి, డిసెంబర్ 07(నిజం చెపుతాం) :

బడుగు బలహీన వర్గాల నాయకుడిగా ఆలేరు అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య కి బీసీ కోటాలో మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు ధోనికేనా వెంకటేష్ యాదవ్.మండల కేంద్రంలో విలేకరులతోసమావేశం ఏర్పాటు చెసి ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరంతరం ఎండగడుతూ ప్రజలలో మమేకమై బీర్ల ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేసారని,ముఖ్యంగా కరోనా కష్టకాలంలో ఆలేరు నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ నిత్యాసర వస్తువులు బియ్యము కూరగాయలు పంపిణీ చేయడమే కాకుండా ఆరోగ్యపరమైన ఇబ్బందులు సమస్యలు ఉన్నవారిని బిర్లా ఫౌండేషన్ ద్వారా అంబులెన్సలను ఏర్పాటు చేసి ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి ఆర్థికంగా సహాయం చేస్తూ ఎంతో మంది ప్రాణాలను కాపాడి పేద ప్రజల నాయకుడిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారు అని అన్నారు.అందుకే గత ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి ఏ ఎన్నికల్లోఎమ్మెల్యేకు రాని మెజారిటీ బిర్లా ఐలయ్యకు50 వేలకు పైగా మెజారిటీ ఇచ్చి ఆలేరు ప్రజలు ఐలయ్యను గుండెలకు హద్దుకున్నారు అని అన్నారు.ఎన్నికల్లో గెలిచిన నాటి నుండి విశ్రమించకుండా ఆలేరు అభివృద్ధి కొరకు నిరంతరం రాత్రి పగలు తేడా లేకుండా అన్ని గ్రామాలు చెరువులు కుంటలు తిరుగుతూ వాటిని నీటితో నింపుతున్నారు కొన్నిచోట్ల సొంత నిధులు వెచ్చించి కాలువల ద్వారా చెరువులు కుంటలను నీటి తో నింపడం వల్ల ఆలేరు నియోజకవర్గం లోని అన్ని గ్రామాలు ఈరోజు సస్యశ్యామలమవుతున్నాయి పేద ప్రజల నాయకుడిగా పేరు సంపాదించుకుని ఆలేరు అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తు ప్రజలకు అందుబాటులో ఉంటున్న ప్రజా నాయకుడైన ఆలేరు ప్రజల బిసి బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ బీర్ల ఐలయ్య కు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరారు.

## ఘనంగా ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి పుట్టిన రోజు వేడుకలు



ఆలేరు డిసెంబర్ 7 (నిజం చెపుతాం)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య వ్యక్తిగత కార్యదర్శి సౌమ్యుడు ఎవరు ఏ సమస్య చెప్పినా వెంటనే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వెంటనే సమస్యను పరిష్కరించే మంచి మనసు కలిగిన మూల రమేష్ జన్మదినం సందర్భంగా ఆలేరు కాంగ్రెస్ పార్టీ తరుపున వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.ఏ.ఎజాజ్,ఒకటవ వార్డు కౌన్సిలర్ చింతల ఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండరాజు వెంకటేశ్వరరాజు,ఆలేర్ ఎక్స్ ఎంపీపీ గంధ మల్ల అశోక్,కూళ్ల నరసింహులు,కొలనుపాక టౌన్ అధ్యక్షులు విజయేందర్ రెడ్డి,గాదె సోమిరెడ్డి,మామిడాల సోమయ్య,తుంగ కుమార్,బండి శ్రీను,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ గౌడ్,కంతి మధు,శ్రీను నాయక్,ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కబడ్డి క్రీడలకు బయలుదేరిన జిల్లా జట్టు



ఆలేరు డిసెంబర్ 7 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో యాదాద్రి భువనగిరి జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సెలక్షన్లో సెలెక్ట్ అయిన మహిళల జట్టు 7వ తేదీన నుండి 10వ తేదీ వరకు హైదరాబాదులోని లాల్ బహదూర్ స్టేడియంలో జరుగు రాష్ట్ర కబడ్డి క్రీడా పోటీలలో పాల్గొనడానికి శనివారం నాడు బయలు దేరి వెళ్లారని జిల్లా ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య తెలిపారు.ఇట్టి జట్టు క్రీడాకారులను స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి మంజుల ఉపాధ్యాయ రాష్ట్ర నాయకులు మంద సోమరాజు కబడ్డి అసోసియేషన్ కోశాధికారి గంధమాల్ల కుమార్ సహాయ కార్యదర్శి చిన్నం విజయ్,పూల చంద్రకుమార్,అనిల్,శ్రావణ్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొని జట్టుకు వీడ్కోలు తెలిపారు.

## మిర్యాలగూడలో యంసిపిఐ (యు) నాయకుల అరెస్ట్‌పై రాష్ట్ర కమిటీ ఆగ్రహం.. వెంటనే విడుదల చేయాలని డిమాండ్




మిర్యాలగూడ డిసెంబర్ 7 (నిజం న్యూస్)

నల్గొండ జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజా సమస్యలపై చర్చించేందుకు ఏర్పాట్లు చేస్తుండగా, యంసిపిఐ(యు) నాయకుల అరెస్టు వివాదాస్పదంగా మారింది. మిర్యాలగూడలో తెల్లవారుజామున యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, అఖిలభారత రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ వస్కుల మట్టయ్య, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పోతుగంటి కాశీ నాయకులను పోలీసులు నిర్బంధించి స్టేషన్‌కు తరలించారు.ఈ చర్యను తీవ్రంగా ఖండించిన యంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ, ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, గతంలో బీఆర్ఎస్ పాలనలో జరిగిన అరెస్టులను గుర్తుచేసింది. "ప్రజా పాలన అనే ఏడవ గ్యారంటీ పేరుతో పౌర హక్కులను హరించడం శోచనీయం. ఈ చర్యలు ప్రజా స్వేచ్ఛను అణచివేయడమే కాకుండా, ప్రజాస్వామ్యాన్ని కించపరుస్తున్నాయి," అని యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు.హైదరాబాద్‌లోని ఓంకార్ భవన్‌లో మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కృతజ్ఞతలతోజిగాదగోని రవిరాష్ట్ర కార్యదర్శియంసిపిఐ (యు)

## మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడలో ఐద్వా ఆధ్వర్యంలో సెమినార్




మిర్యాలగూడ, డిసెంబర్ 10(నిజం న ా ్య ్స ్ ) .

మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ పట్టణ బంగారుగడ్డ 31వ వార్డులో ఐద్వా (ఇండియన్ డెమోక్రటిక్ వుమెన్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, మహిళలు, వృద్ధులపై జరుగుతున్న హింసను అరికట్టడంపై ప్రత్యేక దృష్టి సారించారు.కార్యక్రమంలో ఐద్వా 2 టౌన్ కార్యదర్శి పాదూరు గోవర్ధన మాట్లాడుతూ, "మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి బాధ్యత వహించాలి. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా సమగ్ర చర్యలు చేపట్టాలి" అని తెలిపారు.ప్రభుత్వానికి సూచనలు

ఉచిత బస్సుల సంఖ్య పెంపు: గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు పర్యవేక్షణగా బస్సులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మహిళా భరోసా నిధుల పెంపు: ప్రతి మహిళకు ?2,500 అందించే విధానాన్ని ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐద్వా మాజీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు గాదే పద్మమ్మ, టౌన్ కమిటీ ఉపాధ్యక్షురాలు నేరెళ్ల కృష్ణవేణి, సహాయ కార్యదర్శి నేరెళ్ల సరిత, ఐద్వా నాయకులు ఎస్.కె. అనీఫా, జానకమ్మ, కీర్తి, ఆకేశ్వరి, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.ఈ సెమినార్ విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడంతోపాటు మహిళల భద్రతపై అవగాహన కల్పించే ప్రధాన వేదికగా నిలిచింది.

## బిజెపి నాయకులను ముందే అరెస్టు చేసిన పోలీసులు



మునుగోడు నవంబర్ 07 (నిజం న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా అక్రమంగా ముందస్తు బిజెపి నాయకులను పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. ఈ అక్రమ అరెస్టులు ఎన్ని రోజులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ ఒక్కటి హామీలు కూడా నెరవేర్చలేదు ఏదో మాయ గారిడిగా వచ్చి ఇది చేస్తాం అది చేస్తాం అని చెబుతూ ప్రజలను మభ్యపెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీరు ఎన్నిసార్లు అక్రమ అరెస్టులు చేసినా మేము భయపడం అయిన మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ఎట్లా కాబట్టి మీరు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము అరెస్టు వారిలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య,జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్,యువమోర్చా జిల్లా కార్యదర్శి పులకరం సైదులు, దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి మహేశ్వరం గాలయ్య, బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఏర్పుల క్రాంతి కుమార్, బొల్లగిరి కృష్ణ, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, పోలే వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు...

# బకాల్ వాడి స్కూల్లో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

మిర్యాలగూడ డిసెంబర్ 7 (నిజం న్యూస్)



బకాల్ వాడి పాఠశాలలో కీర్తిశేషులు చీమల కొండ సురేష్ స్మారకంగా రూపొందించిన కంప్యూటర్ ల్యాబ్‌ను ఈ రోజు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అమెరికాలో అడ్వాన్స్ ఆటో పార్ట్స్ కంపెనీ డైరెక్టర్‌గా ఉన్న వనమాల దుర్గాప్రసాద్ మిత్రులు వికాస్ నేతృత్వంలో దాతలు సహకరించారు.

సుమారు నాలుగు లక్షల రూపాయల విలువైన తొమ్మిది కంప్యూటర్లు, టీవీని ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి సమక్షంలో ఏర్పాటుచేశారు. వ్యాపారవేత్త రంగా రంజిత్ కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించగా, ఆయన సతీమణి మాధవి టీవీ వీడియో క్యామ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ, పాఠశాలలో కంప్యూటర్ వసతి అందుబాటులోకి రావడం అభినందనీయమని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రంగా రంజిత్ మాట్లాడుతూ, పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం వనమాల దుర్గాప్రసాద్ మిత్ర బృందం చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు.

మాధవి, మమత, సురేందర్, శ్రీను, సాంబయ్య, వికాస్, లక్ష్మి, సైదిరెడ్డి తదితరులు మాట్లాడుతూ, భవిష్యత్తులో మరిన్ని వసతులు అందిస్తామని హామీ ఇచ్చారు. సాఫ్ట్‌వేర్ రంగంలో విజయవంతమైన వనమాల దుర్గాప్రసాద్ తన పాఠశాలకు ఇచ్చిన ఈ సాయం పేద విద్యార్థుల అభ్యున్నతికి దోహదపడుతుందని ప్రభాకర్ కస్తూరి అభిప్రాయపడ్డారు. పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు అజ్మత్ ఖాన్ కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో రంజిత్, మాధవి, రమేష్, లక్ష్మి, వికాస్‌లను పాఠశాల తరఫున ఘనంగా సత్కరించారు. ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డిని దుర్గాప్రసాద్ మిత్ర బృందం సన్మానించారు. సమావేశంలో రాజు, శ్రీనివాస్ రెడ్డి, పద్మావతి, రాంబాయి, దాశివ, నెహ్రూ, సునీత, దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి-లింగం గౌడ్

మిర్యాలగూడ డిసెంబర్ 7 (నిజం న్యూస్)



జనవరి 2025 లో జరిగే జనగణనలో బీసీ కులగణను చేయాలని కేంద్రం హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గారిని కలిసిన బీసీ నేత లింగంగౌడ్

జనాభాలో సగానికి పైగా ఉన్నటువంటి వెనుకబడిన తరగతుల కోసం కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అధ్వర్యంలో న్యూ ఢిల్లీలోని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గారిని అయన నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించినట్లు జాజుల పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అనేక సామాజిక వర్గాలకు మంత్రిత్వ శాఖలు ఉన్నాయని కానీ మెజార్టీగా ఉన్న బీసీలకు ఎందుకు ఏర్పాటు చేయటం లేదని ప్రశ్నించారు. ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు తోనే కులాల సాంఘీక ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని అన్నారు. జనవరి 2025 లో జరిగే జనగణనలో బీసీ కులగణను చేయాలని కోరారు. కులగణనతోనే కులాల యొక్క సామాజిక,ఆర్థిక,రాజకీయ పరిస్థితులు తెలుస్థాయి. మంత్రిని కలిసిన వారిలో బీసీ యువజన సంఘం నాయకులు ఈడిగ శ్రీనివాస్ ఉన్నారు.

# మిర్యాలగూడ టూ టౌన్ పరిధిలో తిరుమలగిరి అశోక్ అరెస్ట్

మిర్యాలగూడ డిసెంబర్ 7 (నిజం న్యూస్)

నేడు నల్గొండ జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ముందస్తుగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్. తిరుమలగిరి అశోక్ అరెస్ట్ ఈ సందర్భంగా తిరుమలగిరి మాట్లాడుతూ ఉద్యమ నాయకులపై ప్రభుత్వం కక్షపూరిత ధోరణి మానుకోవాలని బీసీలకు. ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకపోతే మాత్రం పెద్ద ఎత్తున ఉద్యమం చేయబడతామని ఆయన అన్నారు అరెస్ట్ అయిన వారిలో బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి గంగాధర్, బీసీ యువజన సంఘం.జిల్లా కార్యదర్శి సిద్ధం రాజు ల ను అరెస్టు చేయడం జరిగింది

# తుర్క కాశ సమస్యల పై మంత్రి శ్రీధర్ బాబు కి వినతి పత్రం అందచేసిన ఎస్కే బడే సబ్



సంస్థాన్ నారాయణపురం డిసెంబర్ 7 (నిజం చెపుతాం):తుర్క కాశ సమస్యల పై శనివారం శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు కి వినతి పత్రం అందజేసిన తుర్కకాశ రాష్ట్ర సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్కే బడే సాబ్. అనంతరం ఆయన మాట్లాడుతూ తుర్క కాశ ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని తుర్క కాశ యువతకు ఉద్యోగాలలో సమాన అవకాశాలు కల్పించాలని అదేవిధంగా తర్కకాష కార్మికులకు 45 సంవత్సరాలు నిండిన వారికి వృద్ధాప్య పింఛాన్ ఇవ్వాలి అని తర్క కాశ గ్రామాలను,గూడాలను దత్తగా తీసుకొని ప్రభుత్వం అభివృద్ధి చెందేల కృషి చేయాలని కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని తర్క కాశ కార్మికులకు హెల్త్ కార్డులు ఏర్పాటు చేయాలని రాబోయే అసెంబ్లీ సమావేశాలలో తుర్కకాశ సమస్యలపై మాట్లాడాలని శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ని కోరడం జరిగింది..

# శ్రీశ్రీశ్రీ వల్లి దేవసేన సమ్మేత శ్రీ బ్రహ్మేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

మిర్యాలగూడ డిసెంబర్ 7 (నిజం న్యూస్)

శ్రీశ్రీశ్రీ వల్లి దేవసేన సమ్మేత శ్రీ బ్రహ్మేశ్వర స్వామి దేవాలయంలో ఈరోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు తిప్పన విజయ సింహ రెడ్డి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ ప్రత్యేక పూజల్లో శ్రీధర్, గోవిందు, బిక్షం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిప్పన విజయ సింహ రెడ్డి మాట్లాడుతూ, "భక్తి మార్గంలో ఇలాంటి పూజలు మనకు ఆధ్యాత్మిక శాంతిని మరియు కుటుంబ సంక్షేమాన్ని తీసుకువస్తాయి," అని పేర్కొన్నారు. లికనుమంత రెడ్డి అశోక్ రెడ్డి కుమార్తె పతాన వివాహ శుభకార్యంలో ముఖ్య అతిథిగా తిప్పన విజయ సింహ రెడ్డి పాల్గొన్నారులికనుమంత రెడ్డి అశోక్ రెడ్డి కుమార్తె పతాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిప్పన విజయ సింహ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి, చంద్రారెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో బి.ఎల్.ఆర్ ప్రజా పాలనకు ఒక సంవత్సరం - అభివృద్ధి, సంక్షేమంలో సంచలనాలు



మిర్యాలగూడ డిసెంబర్ 7 (నిజం న్యూస్)

తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకుంది. మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రజల మద్దతుతో జయకేతనం ఎగురవేసిన ఎమ్మెల్యే బి.ఎల్.ఆర్ ప్రజా పాలన ఏడాది పూర్తయింది. కుల, మత, పార్టీ విభేదాలకు అతీతంగా ఆయన నాయకత్వంలో సంక్షేమం పునాదిగా అభివృద్ధి కొనసాగుతోంది. ఆడబిడ్డల సంక్షేమం: ఉచిత బస్సు ప్రయాణంలో 97 లక్షల 63 వేల 912 టికెట్లు ఉపయోగించి ప్రయాణం చేసిన మహిళలు. గృహ జ్యోతి పథకం: 200 యూనిట్ల ఉచిత కరెంట్ అందించి 2 కోట్ల 62 లక్షల రూపాయలు వ్యయంతో 69,604 కుటుంబాలకు వెలుగులు అందించారు. సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు: వేలాది కుటుంబాలకు 500 రూపాయలకే సిలిండర్లు అందజేశారు. అభివృద్ధి, సంక్షేమం జోడు గుర్రాల్లా పరుగులు పెడుతున్న మిర్యాలగూడలో బి.ఎల్.ఆర్ ప్రజా పాలన.

# రఫీ భాయ్ ఆపద్బంధం పారిశుద్ధ్య కార్మికుల తీర్థయాత్రకు తుఫాన్ వెహికల్ ఏర్పాటు



మిర్యాలగూడ డిసెంబర్ 7 (నిజం న్యూస్)

దామరచర్ల గ్రామ పంచాయతీ సిబ్బందికి నేటి సేవా కార్యక్రమందామరచర్ల మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల కోరిక మేరకు ఉమామహేశ్వర స్వామి ఆలయం మరియు మద్ది మడుగు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాలను దర్శించడానికి రఫీ భాయ్ ఆధ్వర్యంలో రూ.10,000 ఖర్చుతో తుఫాన్ వెహికల్ ఏర్పాటు చేశారు. గ్రామంలో బొడ్రాయి వద్ద రఫీ భాయ్, బంటు రాము, సిరిసాల నాగయ్య, మోదాల కృష్ణంరాజు, బైరం బాల గుర్వయ్య, సిరిసాల లక్ష్మన్, బైరం నవీన్ తదితరులు కొబ్బరికాయలు కొట్టి తీర్థయాత్రికుల కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు క్షేమంగా తిరిగి రావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బంటు నాగయ్య, కుర్ర నాగ మల్లయ్య, కోట రాంబాబు, పరంగి నాగయ్య, కోట ముత్తయ్య, కుర్ర సైదులు, కోట కాషమ్మ, కోట బస్వమ్మ, కోట జూలమ్మ, పోకల పెద్ద మెరమ్మ, కందుల కోటిరెడ్డి, ముడ్సు సైదులు, ఎర్రగొళ్ల వెంకటేశ్వర్లు, శేషిరెడ్డి, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు. తీర్థయాత్రలకు ప్రేరణనిచ్చిన రఫీ భాయ్ సేవలపై గ్రామ ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# మిర్యాలగూడలో సీఎం రేవంత్ రెడ్డి దామరచర్ల పవర్ ప్లాంట్ యూనిట్-2 ప్రారంభం, 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి

మిర్యాలగూడ డిసెంబర్ 7 (నిజం న్యూస్)



ఈ రోజు మిర్యాలగూడలోని దామరచర్ల పవర్ ప్లాంట్ యూనిట్-2ని ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ యూనిట్ ద్వారా 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనారాయణ, మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి ఇతరులు పాల్గొన్నారు. ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో మాట్లాడిన ముఖ్యమంత్రి, "ఈ పవర్ ప్లాంట్ తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే కాకుండా, దేశానికి కూడా గొప్ప ప్రయోజనాన్ని తీసుకురావడంలో కీలకమైనదిగా నిలుస్తుంది" అన్నారు. ఈ పవర్ ప్లాంట్ మొత్తం 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో పనిచేయనుంది. ప్రాజెక్టు మొదటి దశలో రెండు 800 మెగావాట్ల యూనిట్లు 2023 డిసెంబర్ నాటికి పూర్తవుతాయి, మిగిలిన మూడు యూనిట్లు 2024 జూన్ నాటికి పూర్తవుతాయి. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తే, మౌలిక వసతులు కూడా అందుబాటులో ఉంటాయి. 10,000 మందికి పైగా ఉద్యోగాలు ఈ ప్రాజెక్టులో లభించనున్నాయి.

# మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి.

తుర్కపల్లి, డిసెంబర్07(నిజం చెపుతాం) :

రీజనల్ రింగ్ రోడ్డు భూసేకరణలో భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ రేట్ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని ముందస్తు సమాచారంతో నిరసన కార్యక్రమాలు చేపట్టకుండా ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బాధలు భూమి లేదా మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .

# మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునికి మహిళా కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం



చౌటుప్పల్,డిసెంబర్ 7(నిజం చెపుతాం):

చౌటుప్పల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన రాచకొండ భార్గవ్ ను చౌటుప్పల్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో శనివారం మండల మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఢిల్లీ చంద్రకళ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన రాచకొండ భార్గవ్ మాట్లాడుతూ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా తనకు అవకాశం ఇచ్చిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను పేద ప్రజలకు అందించడంలో తన వంతుగా కృషి చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అందరితో కలిసి మెలిసి పనిచేస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్,సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి,బద్దం కొండల్ రెడ్డి,పెద్దగోని రమేష్ గౌడ్,ఎండి హన్ను బాయ్,బొంగు జంగయ్య గౌడ్,కొమ్ము సుధ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్,రఫీ బాయ్,కొంతం బుచ్చిరెడ్డి,వీరమల్ల సత్తయ్య గౌడ్,ఆనంద్ గౌడ్,సంతోష్ లింగస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్య దేవా సహిత అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణ



మానవ జన్మలో దైవ సేవ తో పాటు మానవసేవ కూడా ప్రతి ఒక్కరు చేయాలి

చౌటుప్పల్,డిసెంబర్ 7(నిజం చెపుతాం):

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణను పాలడుగు వెంకటేశం గుప్తా-రజిత గార్ల కుమారుడు సాత్విక్ జన్మదినోత్సవం మరియు ముమ్వా సుదీర్- డాక్టర్ ప్రియాంక దంపతులు వారి కూతురు జస్రత జన్మదినోత్సవం సందర్భంగా వారికుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ నిర్వహించినారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితులతో ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగాఅన్నప్రసాద వితరణ దాతలు మాట్లాడుతూ ఈ ప్రకృతిని సృష్టించిన భగవంతుడు ఎంతో గొప్పవాడు, భగవంతుడు చూస్తలేడు అని మానవ జన్మలో మనం ఎన్నో తప్పులు చేస్తుంటాము మనలను నడిపిస్తున్నదే ఆ భగవంతుడని మర్చిపోతున్నాం. ఏదో ఒక రోజు ఆ భగవంతుడు మన చేసిన తప్పులకు ప్రతిఫలం తప్పక చూపిస్తాడు. అందువలనే మనం దైవం మార్గంలో నడుస్తూ మంచిని స్వీకరిస్తూ చెడును ద్వేషిస్తూ మంచి మార్గంలో నడవాలని దైవ సేవతో పాటు మానవసేవ చేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి గురుస్వాములు తుర్పటి శంకర్,చింతల సాయిలు,దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,కామిశెట్టి చంద్రశేఖర్,అంతటి రాము గౌడ్,దాచేపల్లి శ్రీనివాస్,నాంపల్లి శ్రీను,గుర్రం వెంకటేశం,సుక్క సుదర్శన్,పెద్దగోని రమేష్ గౌడ్,ఉష్కాగుల నాగరాజుగౌడ్,కోడేం రాములు,పబ్బు కుమార్,బొరేం దయాకర్ రెడ్డి,తిరందాసు జగన్నాథం,కుంటల శశికాంత్,పల్సం రాజేష్ గౌడ్,పాశం కృష్ణ,పాలమకుల అశోక్,కేతరాజు మహేష్,దోర్నాల పాండు,కడారి నరసింహ,శ్రీను, అనిల్,మాసంపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పై విచారణ కు జరిపిన విద్యాధికారులు



ఆలేరు డిసెంబర్ 7 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాజారాం స్పెషల్ ఫీజుల పేరుతో విద్యార్థుల వద్ద అదనపు డబ్బులు వసూలు చేస్తున్న విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా విచారణ నిమిత్తం శనివారం నాడు ఉన్నతాధికారులు విచారణకు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు,డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి గణేష్ లు మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థులు చదువు కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రభుత్వ కళాశాల నడుపుతున్నటువంటి పరిస్థితులలో అదనపు ఫీజుల పేరుతో ప్రైవేట్ కళాశాల స్థాయిలో విద్యార్థుల నుండి అక్రమంగా ఫీజులు వసూలు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల నుండి వసూలు చేసిన అదనపు డబ్బులను తిరిగి చెల్లించాలలేని,ప్రిన్సిపాల్ పై విచారణ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని అలాగే విచారణకు వచ్చినటువంటి ఉన్నత విద్యాధికారులు త్వరగా విచారణ చేసి ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకొని తిరిగి చెల్లించే విధంగా చూడాలని అన్నారు. గత పది సంవత్సరాలుగా ఎన్నడూ లేని విధంగా ఏ ప్రిన్సిపాల్ వచ్చినా గాని స్పెషల్ ఫీజు తీసుకోలేదు ఈ ప్రిన్సిపాల్ కొత్తగా వచ్చినప్పటినుంచి స్పెషల్ ఫీజు అనే పేరు చెప్పి విద్యార్థుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. విద్యార్థుల నుండి వసూలు చేసిన డబ్బును తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వడ్డెమాను విప్లవ్ కుమార్,శరణ్య,దీప్తి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ను కలిసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్

వలిగొండ డిసెంబర్ 7 (నిజం చెపుతాం)

యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచినటువంటి తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డాక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది కాలంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టినటువంటి సంక్షేమ పథకాలు కార్యక్రమాలు పది నెలల కాలంలోనే పదేళ్ల తెలంగాణ వెనుకబాటును రూపుమాపిన ప్రజా ప్రభుత్వ ప్రజా పాలన సారథి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో వరుసగా మూడోసారి గెలిచిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సురేష్ ను అభినందించారు. అదేవిధంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, మరియు స్టేట్ ప్రెసిడెంట్ జెక్కిడి శివ చరణ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పల్సం సతీష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పడమటి గణేష్ రెడ్డి, మండల నాయకులు వ్యాస నవీన్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# చార్మినార్ వద్ద జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరైన సీఎన్ రెడ్డి



జూబ్లీహిల్స్ డిసెంబర్ 07(నిజం చెపుతాం న్యూస్ ) జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు చార్మినార్ వద్ద ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నాల ప్రభాకర్ ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి సహా ప్రముఖ నేతలు పాల్గొన్నారు తెలంగాణ అమరవీరుల చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం భాగ్యలక్ష్మి ఆలయాన్ని సందర్శించారు జూన్ 2, 2014 న అధికారికంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం నిర్వహించబడింది వేడుకల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జెండా ఆవిష్కరణ సాంస్కృతిక కార్యక్రమాలు అవార్డుల పంపిణీ వంటి పలు కార్యక్రమాలు జరిగాయి తెలంగాణ ప్రభుత్వం సచివాలయం అసెంబ్లీ హైకోర్టు రాజ్‌భవన్‌తో సహా ముఖ్యమైన భవనాలను కూడా రంగురంగుల లైట్లతో వెలిగించింది తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఏటా జూన్ 2న జరుపుకుంటారు అయితే ఈ ఏడాది డిసెంబర్ 7న చార్మినార్‌లో వేడుకలు నిర్వహించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందచేసిన ఎమ్మెల్యే మాగంటి



జూబ్లీహిల్స్ డిసెంబర్ 07(నిజం చెపుతాం న్యూస్)జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్‌లోని శ్రీ రాంనగర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 10 మంది లబ్ధిదారులకు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే హైదరాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్ ?318,500 చెక్కులను పంపిణీ చేశారు కార్యక్రమంలో వివిధ బీఆర్ఎస్ నాయకులు ఫయాజ్, బషీర్ ఎలియాకత్, చోటు అరుణ్, రాకేష్ సమద్ అహ్మద్ సురేష్ వాజిద్ అర్షద కెఎన్ రెడ్డి దనూజ్ స్రవంతి బేగం యాదమ్మ గని జగ్గు వినోద్ తరుణ్ రఘు విజయ్ యూనస్ జావేద్ అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# నూతన యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో విజయం సాధించిన యువ నాయకులను సత్కరించిన- రఘునాథ్ యాదవ్



శేరిలింగంపల్లి, డిసెంబర్ 07 ( నిజం చెపుతాం ) : – తెలంగాణలో ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎలక్షన్లలో కష్టపడి విజయం సాధించిన యువ నాయకులందరినీ శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్ సత్కరించడం జరిగింది. విజయం సాధించిన యువ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న లోకల్ బాడీ మరియు జిహెచ్ఎంసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే దిశగా ప్రతి డివిజన్ లల్లో కార్యక్రమాలు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల్లో గెలుపొందిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ మరియు డివిజన్ నాయకులు.

# యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా సెక్రెటరీగా ఎండి ఇర్ఫాన్ గెలుపు...



శేరిలింగంపల్లి, డిసెంబర్ 06 ( నిజం చెపుతాం ) : – ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో ఇండియన్ యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా సెక్రెటరీగా ఎండి ఇర్ఫాన్ గెలుపొందాడు, ఈ శుభ సందర్భంగా ఎండి ఇర్ఫాన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓటు వేసి తనకు సహకరించిన పార్టీ కార్యకర్తలకు , యువతకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నియోజకవర్గంలో ప్రతి సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యువతకు అన్ని రకాల సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని పేర్కొన్నారు. అలాగే, నియోజకవర్గంలో పేద విద్యార్థులకు వీలైనంత మేరకు ఆర్థిక సాయం అందిస్తానని, ఈ పదవి ద్వారా వచ్చిన అవకాశంతో యువత, నియోజకవర్గ ప్రజల బాగు కోసం పనిచేసేలా ముందుకెళ్తానని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

# జన్మదిన సందర్భంగా కల్వకుంట్ల కవితను కలిసిన బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు బి. నిరూప



శేరిలింగంపల్లి, డిసెంబర్ 07 ( నిజం చెపుతాం ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గం గోపి నగర్ కి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బి.నిరూప జన్మదిన వేడుక సందర్భంగా మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ను, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిసి, వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.

# నెల 10 నుండి నిరవధిక సమ్మె




మాడ్గుల డిసెంబర్ 07 (నిజం చెపుతాం): సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 10 నుండి నిరాధిక సమ్మె నిర్వహిస్తున్నట్లు సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు తెలిపారు. ఈ సందర్భంగా మాడుగుల మండల సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు శుక్రవారం తాహాసిల్దార్ వినయ్ సాగర్ కు, మండల అభివృద్ధి అధికారి పద్మావతికి, మండల విద్యాధికారి సర్దార్ నాయక్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను విడివిడిగా అందజేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి మండల విద్యా వనరుల కేంద్రంలో వివిధ హెూదాలలో చాలీచాలని జీతాలతో కాలం వెల్లదీస్తున్నామని వారు వాపోయారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే సమగ్ర శిక్ష అభియాన్ లో వివిధ హెూదాలలో విధులు నిర్వహిస్తున్న వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సమర్థ శిక్ష అభియాన్ ఉద్యోగులు నాగిళ్ళ లక్ష్మయ్య, బి తిరుపతయ్య, ఎన్ మధు, ఆర్ జలంధర్ రెడ్డి, సిహెచ్ యాదగిరి, సిహెచ్ రేఖ, రాధ,యాదమ్మ,ప్రమీల,సుగుణ, స్వాతి, రోజా, సత్తమ్మ, సరిత, అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడి పూజ





శేరిలింగంపల్లి, డిసెంబర్ 07 ( నిజం చెపుతాం ) : – ఈరోజు అనగా 07/12/2024 న షాబాద్ మండలం లక్ష్మరావు గూడా లో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించడం జరిగింది. అన్నదాన ప్రభువు శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు అండ్ గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా కుటుంబ సమేతంగా పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ మహా పడి పూజకు ముఖ్య అతదిలుగా చేవెళ్ల శాసనసభ్యులు సభ్యులు కాలే యాదయ్య మరియు రంగా రెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి , తిమ్మారెడ్డిగూడ మాజీ సర్పంచ్ పాండు , గురు స్వామి ఉమా మహేశ్వర రెడ్డి మరియు సన్నిధానం స్వాములు, పెద్ద సంఖ్యలో భక్తులు మరియు గ్రామస్థులు పాల్గొనడం జరిగింది.

# మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగేష్ నాయక్...




RANGA REDDY DISTRICT CONGRESS COMMITTEE
GANDHI BHAVAN, HYDERABAD - 500 001.
CHALLA NARSIMHA REDDY
President
Date. 02.12.2024
Appointment Order
Shri D.Nagesh S/o D.Srinu Naik Garu, Hno:2-56/20, Chanda Naik Tanda, Khanamet Village, Serilingampalle Assembly, has been appointed as a Division President of Madhapur Division (107) of the Ranga Reddy District Congress party. As per the wishes of Honourable Shri. B. Mahesh Kumar Goud Garu, President TPCC.
Handing over the appointment letter to you to strengthen Congress party in the division & district and at all levels. And wishing you to strengthen the leadership of Honourable Shri. Mallikarjun Karge Garu, President AICC.
With regards,
(CHALLA NARSIMHA REDDY)
Copy to: Shri D.Nagesh Garu.

శేరిలింగంపల్లి, డిసెంబర్ 07 ( నిజం చెపుతాం ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్లో నాగేష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలు ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యం. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించే విధంగా కృషి చేస్తానని మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగేష్ నాయక్ అన్నారు... ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడారు.. గతఇరవై ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కీ తమ కుటుంబం సేవలంధించిందని అందులో భాగంగా తనకు గుర్తింపు లభించిందన్నారు.. దివంగత అధ్యక్షుడు సురేష్ నాయక్ పార్టీ కోసం చాలా కష్టపడ్డారని, అటువంటి నాయకుడు చాలా చిన్న వయసులో మృతి చెందడం బాధాకరమన్నారు... అయన ఆశయాలు కొనసాగించే విధంగా సురేష్ నాయక్ తమ్ముడిగా మాట ఇస్తున్నానని హామీ ఇచ్చారు.. నూతన ఐడియాలోజి తో ముందుకు వెళ్లేలా కృషి చేస్తానని అన్నారు.. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మరియు ఎంబిసి చైర్మన్ జెరిపేటి జైపాల్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు...

# రాజ్యసభ మెంబర్ మందాడి అనిల్ కుమార్ యాదవ్ని మర్యాదపూర్వకంగా కలిసిన బేరి రామచంద్ర యాదవ్



శేరిలింగంపల్లి, డిసెంబర్ 07 ( నిజం చెపుతాం ) : – బీసీలకు దామాషా పద్ధతిన రిజర్వేషన్లు కేటాయించాలని రాజ్యసభ మెంబర్ మందాడి అనిల్ కుమార్ యాదవ్ కి విన్నవించిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. రాజ్యసభ మెంబర్ మందాడి అనిల్ కుమార్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ రాష్ట్రం లో బీసీలకు దామాషా పద్ధతిన రిజ ర్వేషన్ కల్పించాలని అన్ని కులాలకు వెనుకబడిన వర్గాలకు విద్య వైద్యం రాజకీయం ఉద్యోగాలలోళ మరియు అన్ని రంగాలలో బీసీ రిజర్వేషన్ కోటాను అమలు చేయాలని, రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ అన్ని వెనుకబడిన వర్గాలకు రాజకీయవాట కల్పించాలని, తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న ఇప్పటికీ యాదవులకు బీసీలకు సముచిత స్థానం దక్కట్లేదు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎంతోమంది యాదవులు బీసీలు పార్టీకి పనిచేస్తూ ఉన్నారు, పార్టీని నమ్ముకుని ఉన్నారు. వారికి నామినేట్ పదవులు ఇవ్వాలని బీసీ ఐక్యవేదిక తరఫున ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాం అని అన్నారు. చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని కార్యక్రమంలో గంగాధర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అందేలా కుమార్ యాదవ్, రాజేందర్, మరియు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల యాప్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించిన అధికారులు




బోనకల్, డిసెంబర్ 7, నిజం చెపుతా%శ్%: పేదోడి సొంతింటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్ కు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ను ప్రారంభించేందుకు ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ ను ఉపయోగించిన విషయం అందులో భాగంగా శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు ఇందిరమ్మ ఇండ్లు మొబైల్ యాప్ పై పంచాయతీ కార్యదర్శులకు, ఐకెపి సీసీలకు మండల ప్రత్యేక అధికారి,ఎంపీడీవో, తాసిల్దార్ ల ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు సర్వే కూడా ప్రారంభమైనట్లు ఆయన తెలిపారు. మహిళల పేరుపై ఇండ్లు మంజూరు చేస్తుండగా ఒక్కో ఇంటి నిర్మాణానికి నాలుగు విడతల్లో రు. 5లక్షలను ఇవ్వనున్నారని తెలిపారు. వీటిని నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నారని. ఎంపీడీవో రమాదేవి మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండేలా, అవినీతికి, రాజకీయ ప్రమేయానికి తావు లేకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం మొబైల్ యాప్ ను సిద్ధం చేసిందినీ ఆమె అన్నారు. లబ్ధిదారుల ఆర్థిక పరిస్థితి, ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి స్వరూపం, కుటుంబ సభ్యుల వివరాలు, ఇంటి ఇంటి నిర్మాణానికి సంబంధించిన భూమి వివరాలు వంటివి ఈ యాప్ లో పొందుపర్చనున్నారు. ఈ పథకం కింద నిర్మించే ఇండ్లు 400 చదరపు అడుగుల విస్తీర్ణం, వంటగది, టాయిలెట్ సౌకర్యాలను కలిగి ఉంటాయని ఆమె తెలిపారు. మొదటి విడతలో నివాస స్థలం ఉన్నవారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని,రెండో దశలో ప్రభుత్వమే నివాస స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. వికలాంగులు, ఒంటరి మహిళలు, అనాథలు, వితంతువులు, ట్రాన్స్ జెండర్లు, సఫాయి కర్మాచారులకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వనున్నట్లు తెలిపారు.

# ఏడాది కాంగ్రెస్ పాలన విజయవంతం అని తెలిపిన మరబోయిన అనిల్ కుమార్ యాదవ్



శేరిలింగంపల్లి, డిసెంబర్ 07 ( నిజం చెపుతాం ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ సీనియర్ నాయకుడు అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి వచ్చిన ఒక సంవత్సరంలోనే రెండు లక్షల రైతు రుణమాఫీ, 11062 పోస్టులతో మెగా డీఎస్సీ, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రజా వాణి , ప్రజా దర్బార్,ధరణి పోర్టల్ ప్రక్షాళన ఎన్ని చేశారు అని చెప్పుకొచ్చారు. ఎనుముల రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక శుభాకాంక్షలు మరబోయిన అనిల్ కుమార్ యాదవ్.

# గోల్డ్ డైమండ్స్ పోస్టర్ ను లాంచ్ చేసిన బిగ్ బాస్ 2 సీజన్ విన్నర్ కౌశల్




శేరిలింగంపల్లి, డిసెంబర్ 07 ( నిజం చెపుతాం ) : – కొండాపూర్ మలబార్ గోల్డ్ డైమండ్ జ్యువెలరీ ని ప్రారంభిన బిగ్ బాస్ విన్నర్ కౌశల్ వారి సతీమణి చేతుల మీదుగా ప్రారంభించారు కౌశల్ మీడియాతో మాట్లాడుతూ గోల్డ్ డైమండ్స్ ప్రోడక్ట్ మ చేతుల మీదగ లాంచ్ చేయడం మాకు చాలా సంతోషంగా ఉంది 06 డిసెంబర్ నుండి 15 డిసెంబర్ 2024 వరకు ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మరియు అతి పెద్ద బంగారు నగల రిటైల్ వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ డైమండ్స్ తమ బ్రైడల్ జ్యువెలరీ పోని మలబార్ గోల్డ్ డైమండ్స్, కొండాపూర్ బ్రైడల్ జ్యువెలరీ షో 06 డిసెంబర్ నుండి 15 డిసెంబర్ 2024 వరకు ఆపరు ఉంటుంది ఇట్టి అవకాశం ని పట్టణ ప్రజలు గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఉపయోగించుకోవాలని మలబర్ గోల్డెన్ డైమండ్స మలబార్ గోల్డ్ యమాన్యం తెలిపారు.

# బడుగు బలహీన వర్గానికి చెందిన ఎమ్మెల్యే శంకర్ పై అనుచిత వ్యాఖ్యలు..



## - సోషల్ మీడియా లో దుష్ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు

షాద్ నగర్ నిజం చెపుతాం డిసెంబర్ 7 కొంత మంది వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా బడుగు బలహీన వర్గాలకు చెందిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై రాజకీయ కుట్రతో ఉద్దేశపూర్వకంగా అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని ఎస్సీ, ఎస్టీ ,బీసీ వర్గాలకు చెందిన స్థానిక నాయకులు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే శంకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ డీసీసీ రంగా రెడ్డి జిల్లా చైర్మన్ శ్రీను నాయక్, నాగి సాయిలు కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు, సింగపాగ అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ టౌన్ అధ్యక్షుడు, జాంగారి రవి కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ యువ నాయకుడు, నెహ్రూ నాయక్ , చించోడ్ శ్రీధర్, యాదయ్య , దేవ గిరి కృష్ణ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ ఉపాధ్యక్షుడు, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ రాష్ట్ర ఐ ఎన్ టి యు సి కాన్ఫరెన్స్...




గండిపేట్, డిసెంబర్ 7 (నిజం చెపుతాం): ఐ ఎన్ టి యు సి కాన్ఫరెన్స్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజేందర్ రెడ్డి, సభ్యులు కూరాకుల కృష్ణ, వెంకటరెడ్డి, మాల్ రెడ్డి లు శనివారము రవీంద్రభారతిలో జరిగిన ఐఎన్టీయూసీ కాన్ఫరెన్స్ ప్రోగ్రాం లో పాల్గొని, ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని వారు హామీ ఇచ్చినట్లు నాయకుడు కూరాకుల కృష్ణ తెలిపారు.

# నిత్యాన్నాదానం లో శ్రీ శివకేశవాలయం



మహాదేవపూర్ (భూపాలపల్లి) డిసెంబర్ 07 (నిజం చెపుతాం)సూరారం శ్రీ శివకేశవ ఆలయంలో అయ్యప్ప మాల ధారణ స్వాములకు నిత్య అన్నదానం లో భాగంగా , ఈరోజు అనగా శనివారం మార్గశిర మాస షష్టి సందర్భంగా శివ కేశవ దేవాలయం లో సుబ్రహ్మణ్య స్వామి కి పంచామృతాల తో అభిషేకం, పూజ మరియు అన్నదాన వితరణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈరోజు అన్నదాన కార్యక్రమాన్ని, రేగొండ మండలం లింగాల పురోహితులు సముద్రాల వంశీకృష్ణ ఆచార్యులు (జె.ఏ.ఎస్.వి) నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సత్యనారాయణ తో పాటు, అయ్యప్ప మాలాధారణ భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ.**
**జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 7, (నిజ%శీ% న్యూస్)జిల్లా కేంద్రం లో జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న ఆద్వర్యం లో జరుగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల రిలే నిరసన దీక్షలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఏ.మురళీ కృష్ణ, టీఎస్ యుటిఎఫ్, జిల్లా ప్రధాన కార్యదర్శి యాకూబ్ పాల్గొన్నారు. మురళీ కృష్ణ సార్ మాట్లాడుతూ, సిఎం రేవంత్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నెల రోజుల్లో ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల సమస్య పరిష్కరించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపుతాము అని చెప్పిన సిఎం ఒక ఏడాది కాలం పూర్తి అయ్యింది. అయినా ఇంకా వారి సమస్యకు పరిష్కారం చూపించలేదు.విద్యావ్యవస్థలో కీలంగా ఉంటూ క్షేత్ర స్థాయిలో కీలక పాత్ర పోషిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల కు ఖచ్చితంగా న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం అని హామీ ఇచ్చారు.ఈ రాష్ట్రం లో అన్ని సమస్యలు పరిష్కరిస్తున్న మీరు ఈ విద్యావ్యవస్థలో కీలకంగా ఉన్న వీరిని ఎందుకు పట్టించుకోవట్లేదు. అతిత్వరలో ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల సమస్యను పరిష్కరించకుంటే భవిష్యత్తులో వీరికి అండగా ఉంటూ పోరాటాలు చేయడానికి సిద్ధంగా టీఎస్ యుటిఎఫ్, అండగా ఉంటుంది అని చెప్పారు.

# సూరారంలో ప్రజా పాలన విజయోత్సవాలు





మహాదేవపూర్ (భూపాలపల్లి) డిసెంబర్ 7 (నిజం చెపుతాం) ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా సూరారం గ్రామపంచాయతీ స్థాయిలో క్రీడలను నిర్వహించడం జరిగింది. జడ్.పి.హెచ్.ఎస్ సూరారం పిడి కార్తీక్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను నిర్వహించారు. గ్రామంలోని యువతీ యువకులు ఈ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం రవీందర్ నాయక్, తో పాటు ఉపాధ్యాయులు సతీష్, కవితాదేవి, వెంకటేశ్వర్లు, సునీల్, ఎం.వెంకటేశ్వర్లు, సాయి, మనోహరదేవి, గోపికృష్ణ, చంద్రమౌళి, మరియు విద్యార్థులు, క్రీడాకారులు,గ్రామ యువత పాల్గొన్నారు.

# సైక్లింగ్ యాత్రికున్ని ఘనంగా సన్మానించిన సింగరేణి కార్మికులు



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 7: భారతదేశం మొత్తం సైక్లింగ్ చేస్తూ పర్యటిస్తున్న ఇద్దరు సైక్లింగ్ యాత్రికులు శనివారం నాడు భూపాలపల్లి కేంద్రంలోని, కేటికే ఓపెన్ క్యాస్ట్ 2 కి చేరుకొని సింగరేణి కార్మికులను కలుసుకొని అనుభవాలని పాలుపంచుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. కెటికె ఒసి 2కు శనివారం నాడు, ఒడిశా రాష్ట్రంలోని భద్రాక్ జిల్లా నుంచి భారతదేశం లోని మొత్తం రాష్ట్రాలను సైక్లింగ్ యాత్ర చేస్తునటువంటి సంతోష్ మిశ్రా మరియు అతని మిత్రుడు సత్యదేవ్ త్రిపాఠి కి కెటికె ఒసి 2 కార్మికులు మరియు ఓసి 2, యాజమాన్యం స్వాగతం పలికినారు. మరియు సైక్లింగ్ యాత్రాలోని తన అనుభవాలను కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల విషయంలో మరియు సింగరేణి గని లో రక్షణ విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చెప్పనారు. తను సుమారు 7,లక్షల కిలో మీటర్లు సైక్లింగ్ చేసానని, ఏ ప్రాంతం వారు కూడా మీరు చూపించినంత ప్రేమ ఆప్యాయత చూపించ లేదని మరియు సింగరేణియులు కష్టపడే తత్వం ఉన్నవారిని అందుకే తెలంగాణ సస్యశ్యామలంగా ఉందని, అతను చెప్పడం జరిగింది. మరియు ఏఐటీయూసీ పిట్ కమిటీ మరియు ఓసి 2 యాజమాన్యం అతనికి శాలువతో సన్మానించడం జరిగింది.

# ఆశ్రమ వసతి గృహంలో రాగింగ్...

**- ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డ విద్యార్థి..?**
**- ప్రభుత్వ ఆదేశాలు పాటించకుండా, ఎటువంటి పర్యవేక్షణ చేయకుండా కమిషన్లకు, జల్సాలకు అలవాటుపడ్డ డిడి, ఏటీడీవో**
**- సమయపాలన పాటించని వార్డెన్ సురేందర్ ను హెడ్ మాస్టర్ సురేందర్ రావు ను మరియు పర్యవేక్షణ చేయని ఏటీడీవో భాస్కర్ రావు డిడి సైదా నాయక్ ను వెంటనే సస్పెండ్ చేయాలి**
**- లేనియెడల ఏటీడీవో కార్యాలయాన్ని ముట్టడి చేస్తాము**
**- తేజావత్ వాసు నాయక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలంబాడి హక్కుల పోరాట సమితి**

మహబూబాబాద్ బ్యూరో డిసెంబర్ 07 (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా: గూడూరు మండల కేంద్రంలోని బాలురు ఆశ్రమ పాఠశాలలో ఆరో తరగతి విద్యార్థి ఈశం రుత్విక్ ను పదవ తరగతి విద్యార్థులు ర్యాగింగ్ చేయడంతో ఆ వేధింపులను తట్టుకోలేక ఎలర్జీ మందు స్పిరిట్ తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డ సంఘటన గూడూరు మండలంలో చోటుచేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ రాష్ట్ర కార్యదర్శి జగన్ నాయక్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ హుటాహుటిన జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కు చేరుకొని అక్కడ ఉన్న వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ సందర్భంగా వాసు నాయక్ మాట్లాడుతూ ఆరో తరగతి విద్యార్థికి పదవ తరగతి విద్యార్థులు ఇద్దరూ రాగింగ్ చేయడంతో పలుమార్లు ప్రధానోపాధ్యాయులు, వార్డెన్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని విద్యార్థి రోదిస్తూ తెలిపారు. జిల్లాలో ఉన్నటువంటి గిరిజన సంక్షేమ శాఖ డిడి మరియు ఏటీడీఓ భాస్కర్ రావు కేవలం పర్సంటేజీ కమిషన్ల కోసమే చేస్తున్నారు తప్ప విద్యార్థుల పట్ల ఎటువంటి శ్రద్ధ చూపకుండా వారికి మౌలిక సదుపాయాలు కల్పించడం లేదు. వార్డెన్ సమయపాలన పాటించకపోవడం వల్లనే విద్యార్థులకు రక్షణ లేకుండా పోయింది అన్నారు. అదేవిధంగా హాస్టల్ వార్డెన్ మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాల, ఆశ్రమ పాఠశాలలో కల్తీ ఆహారం పెట్టడం వలన విద్యార్థులు చనిపోతున్న సంఘటనలు చూస్తున్న కూడా మహబూబాబాద్ జిల్లాలో ఉన్నటువంటి గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి సైదా నాయక్, ఏటిడిఓ భాస్కరరావు ఎటువంటి పర్యవేక్షణలో చేయడం లేదు వీరు కేవలం కమిషన్ల కోసమే ఉద్యోగాలకు పరిమితం అవుతున్నారు. జిల్లా అధికారులు పర్యవేక్షణ చేసి ఉంటే ఈరోజు ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ప్రభుత్వం విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించి వారికి మేస్ చార్జీలు పెంచి, పరిశుభ్రమైన పౌష్టికాహారం అందించాలని, నాణ్యమైన



విద్యను అందించి వారి బాగోగులు చూసుకోవాలని రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి అధికారులను ఆదేశాలు జారీ చేసిన కూడా ప్రభుత్వ ఆదేశాలను కూడా పట్టించుకోకుండా జిల్లా స్థాయిలో ఉండే జిల్లా అధికారులు డిడి సైదా నాయక్, ఏటిడిఓ భాస్కరరావు, హెడ్మాస్టర్ సురేందర్ రావు, వార్డెన్ సురేందర్ లు కేవలం కమిషన్ల కోసమే తూతూ మంత్రంగా పర్యవేక్షణలు చేస్తూ వచ్చే కమిషన్ డబ్బులతో జల్సా లకు అలవాటు పడ్డారు. కనుక ఎటువంటి పర్యవేక్షణలు చేయని డిడి సైదా నాయక్ ను, సమయపాలన పాటించని హెడ్మాస్టర్ సురేందర్ రావు ను, వార్డెన్ సురేందర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి భూక్య జగన్ నాయక్, జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్, జిల్లా సంక్షేమ శాఖ ఏవో అర్జున్ రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి ముద్దుబిడ్డ బచ్చు రాముకి డాక్టరేట్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 07 (నిజం చెపుతాం)ఆర్యవైశ్య వనపర్తి ముద్దుబిడ్డ బచ్చు రాముతమిళనాడు ఊటీలో యూనిటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ పీస్ ఆఫ్ కౌన్సిల్ డాక్టరేట్ ఇవ్వడం జరిగింది వనపర్తి పట్టణంలో ప్రజల హృదయాలను సంపాదించుకున్న బచ్చు రాము ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు దగ్గరగా హృదయంతో మాట్లాడుతూ వారికి ఏమి అవసరం ఉన్నా ఒక్కసారి ఫోన్ చేస్తే చాలు నేనున్నా వస్తున్న అంటూ సమస్య తీరేవరకు వెంబడి ఉండి పరిష్కారం చేస్తారు బచ్చు రాము వనపర్తి పట్టణ ప్రజలకు వనపర్తి బచ్చు రాముకి ఆల్ ఇండియా అసోసియేషన్ వారు డాక్టరేట అవార్డు 19 రాష్ట్రాల్లో కలిపి ఊటీలోఇవ్వడం జరిగింది వనపర్తి పట్టణ ప్రజలందరూ డాక్టరేట్ పట్టారావడంతో



హర్షిస్తున్నారు వనపర్తిని పర్యాటక కేంద్రంగా ప్రకటించాలని దాదాపు ప్రతి అమావాస్యకు నాలుగైదు సార్లు ప్రజలకు మరియు అన్నదాన కార్యక్రమాలు చేయడం జరిగింది1) 2004 లో బిజెపి పార్టీకి ఎంపీ జితేందర్ రెడ్డి కి టికెట్ ఇవ్వనందుకు బిజెపికెళ్లి కచ్చితంగా ఇవ్వాలని ప్రాణ త్యాగం చేయడం జరిగింది 2) 2016లో రాష్ట్ర అధ్యక్షుడు బిజెపి కిషన్ రెడ్డి చేతుల మీదుగా వనపర్తి మున్సిపల్ కార్మికులకు ఉచితంగా బట్టలు ఇవ్వడం జరిగింది దాదాపు 250 మందికి మున్సిపల్ కార్మికు లకుసిబ్బందికి3) దాదాపు 30 నుండి 50 మందికి హెూం గార్డ్స్ కు హెల్మెట్లు ఇవ్వడం జరిగింది 4) కరోనా సమయంలో పేద ప్రజలకు నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది 5) తొమ్మిది రోజులు కరోనా సమయంలో ఉచితంగా పోలీసు సిబ్బందికి మరియు మున్సిపల్ కార్మికులకు ఇతర రాష్ట్రాలకు వెళ్లి వచ్చిన పేద ప్రజలకు భోజనాలు కానీ టిఫిన్ కానీ పెట్టడం జరిగింది ఇవ్వడం జరిగింది బిజెపి పార్టీలో ప్రచార కార్యదర్శి నుండి వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షులుగా 2023 ఎన్నిక అయినా అప్పటినుంచి నిరంతరం ప్రజల కొరకు పోరాటం సాగిస్తున్నారు ఇప్పటివరకు ఆర్టీసీ బస్టాండులో మహిళలకుసులబ్ కాంప్లెక్స్ కట్టడానికి వనపర్తి డిఎం కి మరియు మహాబూబానగర్ డిఎం కి హైదరాబాద్ ఆర్టీసీ చైర్మన్ సజ్జనార్ కి వనపర్తి సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది అప్పటినుండి వనపర్తి ఆర్టీసీపై మహిళలకు కాంప్లెక్స్ మరియు పాత బస్టాండ్ అభివృద్ధిలకు త్వరగా తయారు కావడం జరిగింది ఒకరోజు దీక్ష చేయడం మరియు గుడికి దారి ఏర్పాటు చేయడంలో అహర్నిశలు మెకానిక్ శ్రీనన్నతో కలిసి పనిచేయడం జరిగింది మున్సిపాలిటీ సిబ్బందికి జీతాల విషయంలో దీక్ష చేయడం జరిగింది విధంగా హాస్టల్ విద్యార్థులకు సరైన భోజనం ఇవ్వాలని తనిఖీ చేయడం జరిగింది ప్రభుత్వ హాస్పిటల్ లో సరైన సదుపాయం ప్రజలకు అందించాలని డాక్టర్ బంగారయ్య ని కోరడం జరిగింది గత 9 సంవత్సరాలుగా రేషన్ డీలర్ల అధ్యక్షునిగా ఎన్నో పోరాటాలు చేసి 70 రూపాయలు ఉన్న కమిషన్ 140 రూపాయల కమిషన్ సాధించే దిశగా



ఎన్నో పోరాటాలు చేసి ప్రభుత్వానికి నివేదికలు అందించడం జరిగింది. 140 రూపాయలుక్వింటాల్కు సాధించడం జరిగింది ఈ విధంగా వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము బిజెపి ఈ విధంగా వనపర్తి లో బిజెపి పార్టీని బలోపేతం చేయాలని సంవత్సర కాలంలో ఎమ్మెల్యే ఎలక్షన్లో మరియు ఎంపీ ఎలక్షన్లో వనపర్తిని చరిత్ర సృష్టించడం జరిగింది 17వేల ఓట్ల పైచిలుకు ఎంతో పట్టుదలతో ప్రజలను అవగాహన కల్పించి ఆర్యవైశ్యులతో ప్రేమతో ఓట్లతో సాధించడం వనపర్తి బిజెపి పార్టీ పిలుపుమేరకు సభ్యత్వాలు 10000 దాటిన ఘనత వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాముకి దక్కింది.సాధించడం జరిగింది. పట్టణ ప్రజల మీద సమస్యల పైన పోరాడుతూ ఉంటుండా అని చెప్పి హామీ ఇవ్వడం జరిగింది

# మహిళా సంఘాలు సమిష్టిగా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 07 (నిజం చెపుతాం)ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి తో కలిసి నాచహల్లి గ్రామంలో మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు.గ్రామంలో మహిళా సమాఖ్య భవనం కొత్త నిర్మించి వదిలేసి సంవత్సరాలు గడిచిపోయిన స్థానిక శాసన సభ్యులు రూ. 5 లక్షలు మంజూరు చేసి పూర్తి చేయడంతో శనివారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘం భవనాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అందరూ చర్చించుకొని వ్యాపారం చేసే విధంగా ముందుకు వస్తె ప్రభుత్వం తరఫున సహకారం అందిస్తామని చెప్పారు. క్లస్టర్ కోడినేటర్లు ప్రభుత్వ పథకాల పై మహిళలకు అవగాహన కల్పించి మహిళల ఆర్థిక సాధికారతకు దోహదపడాలని సూచించారు.స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని, ఇప్పటికే మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 కే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా 22 వేల కోట్లతో 2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేయడం జరిగిందని, సన్న రకం వరి ధాన్యానికి కనీస మద్దతు ధరతో పాటు 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ళు, మహిళలకు 2500 రూపాయలు, కొత్త రేషన్ కార్డులు మంజూరు వంటివి అమలు చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా తాను అన్నానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, మాజీ ఎంపిపి కిచ్చారెడ్డి, మాజీ జడ్పీటీసీ వెంకటయ్య, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# క్షయ వ్యాధిని పారద్రోలెందుకు100 రోజుల కార్యక్రమం

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 07 (నిజం చెపుతాం)అంబులెన్స్ తో పాటు మొబైల్ ఎక్సరే మిషన్ ను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి 2025 మార్చి, 24 నాటికి క్షయ వ్యాధిని దేశం నుండి పారద్రోలడనికి భారత ఆరోగ్య శాఖ చేపట్టిన 100 రోజుల కార్యక్రమం శనివారం ఐ .డి ఒ.సి. సమావేశ మందిరంలో జిల్లా కలక్టర్ స్థానిక శాసన సభ్యులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. అంబులెన్స్ తో పాటు మొబైల్ ఎక్సరే మిషన్, తెమడ పరీక్షలు చేసే మిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలక్టర్ మాట్లాడుతూ దేశంలోని 700 పైచిలుకు జిల్లాలు ఉండగా అందులో కేంద్ర ఆరోగ్య శాఖ 200 జిల్లాలను క్షయ వ్యాధి సమస్యాత్మక జిల్లాలుగా గుర్తించిందని, అందులో వనపర్తి జిల్లాలో పరీక్షలు లక్ష్యం మేరకు చేయనందువల్ల భారత వైద్య ఆరోగ్య శాఖ వనపర్తి జిల్లాను క్షయ వ్యాధి సమస్యాత్మక జిల్లాగా గుర్తించిందన్నారు. నిక్షయ్ కార్యక్రమంలో భాగంగా 2025 మార్చి, 24 నాటికి దేశంలో క్షయ వ్యాధి ఆనవాళ్లు లేకుండా పారద్రోలడనికి వంద రోజుల కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని , ఈ కార్యక్రమం డిసెంబర్ 7 నుండి ప్రారంభం అయినట్లు తెలియజేశారు.ఆశా వర్కర్లు,ఏ.ఎన్.యం లు మనసు పెట్టీ పనిచేస్తే జిల్లాను క్షయ వ్యాధి రహిత జిల్లాగా మార్చవచ్చు అన్నారు.ఈరోజు నుండి జిల్లాలో ఉన్న ప్రతి ఒక క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వైద్యం చేయాల్సి ఉంటుందన్నారు. ఆశా, ఏ ఎన్.యం లు ఇంటింటికి తిరిగి కుటుంబంలో ఎవరికైనా 2 వారాలకు పైగా తెమడతో కూడిన దగ్గు రావడం,జ్వరం,నీరసం, అకస్మాత్తుగా బరువు తగ్గడం, పొగ త్రాగే వారిని, తరచూ మద్యపానం చేసేవారిని గుర్తించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు.ఈ వైద్య పరీక్షల కొరకు జిల్లాలో ఒక మొబైల్ ఎక్సరే మిషన్ కొనుగోలు చేసి ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలోనే మరో కొత్త ఎక్సరే మిషన్ రాబోతున్నట్లు తెలిపారు.క్షయ వ్యాధి పాజిటివ్ వచ్చిన వారిని వెంటనే వైద్యం ప్రారంభించాలని సూచించారు. వనపర్తి జిల్లాలో క్షయ వ్యాధి ఆనవాళ్లు లేకుండా చేసేందుకు వైద్య సిబ్బంది మనుసు పెట్టి కృషి చేయాలని తెలియజేశారు.కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు తూడి మెగా రెడ్డి మాట్లాడుతూ కరోనా సమయంలో జిల్లా వైద్య సిబ్బంది చాలా బాగా పనిచేశారని, అదే స్పూర్తి తో మనుసు పెట్టీ జిల్లాలో క్షయ వ్యాధి పూర్తిగా లేకుండా చేయాలని సూచించారు.వైద్య సిబ్బందికి అవసరమైన నిధులు, సహాయ సహకారాలు చేసే బాధ్యత తాను తీసుకుంటాననీ జిల్లా ప్రజలను ఆరోగ్యవంతులుగా ఉంచే బాధ్యతను వైద్య సిబ్బంది తీసుకోవాలని అన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వెంటనే వైద్యం ప్రారంభించాలని వారు త్వరగా బాగు కావడానికి పౌష్టికాహారం అవసరం ఉంటుందని అందుకు ప్రతి నెల కేంద్ర ప్రభుత్వం ద్వారా 1000 రూపాయలు ఇస్తుందని,



తనవంతుగా ఒక్కొక్కరికి నెలకు 3 కి బియ్యం, 30 గుడ్లు, ఒక కిలో మంచి నూనె, ఒక కిలో పప్పు (6)నెలల పాటు అందిస్తానని హామి ఇచ్చారు. జిల్లా కు మెడికల్ స్టోర్ సైతం వచ్చిందని, రూ. 20 లక్షల వ్యయంతో మరో మొబైల్ ఎక్సరే మిషన్ రాబోతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా ఎ శ్రీనివాస్,మున్సిపల్ చైర్మన్ పి. మహేష్ , క్షయ వ్యాధి ప్రోగ్రాం ఆఫీసర్ డా.సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్లు,మెడికల్ ఆఫీసర్లు,కౌన్సిలర్ నక్క రాములు, సూపర్వైజర్లు,ఏ.ఎన్.యం లు ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల బలోపేతంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

## - వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 07 (నిజం చెపుతాం) వనపర్తి జిల్లా పరిధిలోని అన్ని అంగన్వాడి కేంద్రాలకు మెటీరియల్ పంపిణి.తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీల బలోపేతానికి పెద్దపీట వేసిందని ఈ క్రమంలో వనపర్తి జిల్లా పరిధిలోని 364 అంగన్వాడి కేంద్రాలకు పాఠ్యపుస్తకాలు, టేబుల్స్, విద్యార్థులకు పాఠశాల దుస్తులు ఇలాంటి సమస్య లేకుండా ముందస్తుగానే అందజేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వనపర్తి మండలం కందిరీగ తండాలో శనివారం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి అంగన్వాడి మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు, దుస్తువులు పాఠ్యపుస్తకాలు కేంద్రానికి టేబుల్ను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలను బలోపేతం చేస్తున్నామని గ్రామీణ స్థాయిలోనే జాతీయస్థాయి విద్యను అందించేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని, ఈ కార్యచరణ ఫలితమే ప్రతి మండలంలో ఏర్పాటు చేసే ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్బులని ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో ఇన్చార్జి సిడిపిఓ హజీరా, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య,మాజీ ఎంపీటీసీ నాగరాజు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు సహాయ సహకారాలు అందిస్తాం

## - శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 07 (నిజం చెపుతాం)ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా శనివారం ఐ .డి. ఒ సి. సమావేశ మందిరంలో చేనేత శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వస్త్ర ప్రదర్శన, చేనేత కార్మికుల సన్మాన కార్యక్రమంలో జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో వెల్టూరు, అమరచింత లో చేనేత కార్మికులు పనిచేస్తున్నారని, వారి నేసిన దుప్పట్లు ఇతర రాష్ట్రాలకు సైతం రవాణా అవుతాయని తెలియజేశారు.వెల్టూరు చేనేత సంఘానికి 240 లక్షల వర్కింగ్ క్యాపిటల్ గా ప్రతిపాదనలు పంపడం అయిందన్నారు. చేనేత కార్మికులకు ఎప్పటి నుంచో బకాయిలు ఉన్న థ్రిఫ్ట్ ఫండ్ ను సైతం విడుదల చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలో చేనేత రంగాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు.జిల్లా కలక్టర్ మాట్లాడుతూ చేనేత కార్మికులు ప్రస్తుతం సమాజంలో ఉన్న వ్యాపార పోటీని తట్టుకొని,నాణ్యమైన వస్త్రాలను తయారు చేయాలని,వారికి అవసరమైన సహకారం ప్రభుత్వం ద్వారా అందిస్తామని తెలిపారు.అనంతరం ప్రముఖ చేనేత కార్మికులను




శాలువా, ప్రశంసా పత్రాలతో సన్మానం చేశారు. చేనేత రంగం పై పాఠశాలల్లో పెట్టిన వ్యాస రచన పోటీల్లో మొదటి ముగ్గురు విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం వస్త్ర



ప్రదర్శనను సందర్శించారు.కార్యక్రమంలో జిల్లా చేనేత శాఖ అధికారి గోవిందయ్య,మున్సిపల్ చైర్మన్ పి.మహేష్,కౌన్సిలర్ నక్క రాములు,చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సమన్వయ,పర్యావేక్షణ కమిటీ దిశా సమావేశం

## - ఎంపీ మల్లు రవి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 07 (నిజం చెపుతాం)జోగులాంబ గద్వాల జిల్లాలో జిల్లా కలెక్టర్ సంతోష్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ దిశ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర దిశ కమిటీ మెంబెర్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి.ఈ సమావేశంలో పాల్గొన్న ఎంపీ మల్లు రవి.గద్వాల జిల్లా పరిధిలోని బ్యాంకర్లతో, జిల్లాలోని శాఖల అధికారులతో రివ్యూ నిర్వహించడం జరిగింది.ప్రజా ప్రభుత్వం రైతులకు చేసిన 2లక్షల రుణాలు మాఫీ,మాఫీ అయిన రైతులకు బ్యాంకర్లు జాప్యం చేయకుండా రైతులకు వ్యవసాయ రుణాలను తక్షణమే




మంజూరు చేయాలనీ కోరారు. అదేవిధంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ 21//12//2024నాడు వనపర్తి పట్టణం లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో 200 కోట్ల రుణాలతో చిన్న,సూక్ష్మ పరిశ్రమల ఏర్పాటు కొరకు మెగా లోన్ మేళా,మెగా ఉద్యోగ మేళా,మెగా స్కిల్ డెవలప్మెంట్ మేళా నిర్వహించి,కొంతమంది నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలియజేశారు.ఈ లోన్ లను లబ్దిదారులకు అందేలా సహకరించగలరు అని కోరారు.ఈ సమావేశంలో నాగర్కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లు రవి, జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరితమ్మ,ఉమ్మడి పాలమూరు జిల్లా డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు,గద్వాల మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్, జిల్లా కలెక్టర్ సంతోష్ కుమార్,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గంజిపేట్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మసీ విభాగంలో ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందిన మేఘావత్ రవి

## - సన్మానించి,అభినందనలు తెలిపిన గిరిజన నాయకులు.



పెద్దమందడి మండల రిపోర్టర్ నవంబర్ 7 (నిజం చెపుతాం )వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం ఘట్ల ఖానాపూర్ గ్రామం పుల్యా తండాకు చెందిన తల్లి బామిని,తండ్రి పుల్యా నాయక్ దంపతుల కుమారుడు అయిన మేఘవాత్ రవి గారికి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి ఫార్మసీ విభాగంలో ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేటు పొందారు.వ్యవసాయ కుటుంబంలో జన్మించిన మెగావత్ రవి చిన్నప్పటి నుంచి తన విద్యను ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి చేయడం జరిగింది. మెగావత్ రవి గారికి గిరిజన నాయకులు పెద్దమందడి మండల భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షుడు కిషన్ నాయక్, బంజారా యువసేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేష్ నాయకులు అభినందనలు తెలిపారు. వ్యవసాయ కుటుంబంలో జన్మించి,ఉస్మానియా యూనిర్సిటీలో ఫార్మాస్యూటికల్ డిపార్టుమెంటు యందు "ఫార్ములేషన్ అండ్ ఎవాల్యూషన్ ఆఫ్ లిపోసోమల్ జెల్ ఫర్ ట్రాన్సర్మల్ అప్లికేషన్ యూజింగ్ అంటిబ్యాక్టీరియల్ ఏజెంట్స్" అనే టాపిక్ పై పీహెచ్డీ పట్టా పొందారు. ప్రస్తుతం మహాత్మ జ్యోతిబాపులే బిసి గురుకుల చిట్యాల బాలుర పాఠశాలలో లైబ్రేరియన్ గా పనిచేస్తున్నారు

# తల్పునూర్ లో గడ్డివాముకు నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు




రేవల్లి మండల రిపోర్టర్ 07 (నిజం చెబుతాం) రేవల్లి మండలం తల్పునూరు గ్రామంలో గురగాల ఆంజనేయులు తండ్రి చంద్రయ్య అనే రైతు కుటుంబ ఉపాధి కోసం అప్పు చేసి గేదెలను కొనుగోలు చేశాడు. వాటి పోషణ 4 ట్రాక్టర్లు గడ్డి కొనుగోలు చేసి వాము పెట్టుకున్నాడు, శనివారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు గడ్డి వాముకు నిప్పంటించారు. మంటలు చెల్లరేగడంతో గమనించిన గ్రామస్తులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించగా వెంటనే స్పందించిన వారు గ్రామానికి చేరుకొని మంటలు ఆర్పి వేశారు. గడ్డి కాలి పోవడంతో 20000/- ఆస్తి నష్టం జరిగిందని రైతు ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతు ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశాడు

# ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



## - వనపర్తి జిల్లా హెూం గార్డ్స్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 07 (నిజం చెపుతాం)హెూం గార్డ్స్ 62 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగాతెలంగాణ రాష్ట్రంలో విధులు నిర్వర్తిస్తున్న హెూంగార్డ్ తమకు గౌరవ వేతనం పెంచినదువల్ల కృతజ్ఞతగా ముఖ్యమంత్రి శ్రీ.ఎ.రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి హెూంగార్డ్ జీతాలను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని హెూంగార్డ్స్ చాలా సంతోషాలను వ్యక్తం చేస్తూ వారి వారి కార్యాలయాలలో పాలాభిషేకాలు చేశారు హెూంగార్డ్స్ పట్ల ఆత్మీయతను చాటుతూ, రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు ఈ క్రింది విధంగా వున్నాయి.హెూంగార్డుల దినభత్యం రూ. 921 నుండి రూ.1000కి పెంపు.వీక్లీ పరేడ్ అలవెన్స్ నెలకు రూ. 100 నుండి రూ. 200కి పెంపు.విధుల నిర్వహణలో సహజమరణం పొందినా లేదా ప్రమాదవశాత్తు మరణం కలిగిన హెూం గార్డ్స్ కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్గ్రేషియా అందజేయడం.ఇవేకాకుండా, ఆరోగ్యశ్రీ హెల్త్ స్కీమ్స్ ను హెూం గార్డ్స్ కు వర్తింపచేసే విషయాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నది.ఇవన్నీ కూడ జనవరి నెల 2025 నుండి అమలు లోనికి వస్తాయి.

# రాజన్న కు కోడెమొక్కులు సమర్పించిన కోడెలు రైతుకా...?,కోతకా.....?

## - బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

వేములవాడ డిసెంబర్ 7 (నిజం చెపుతాం)దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో అనాదిగా వస్తున్న ఆచార సాంప్రదాయలలో భాగంగా కోడే మొక్కు రాజన్నకు ప్రీతి పాత్రమైనది,రాజన్న భక్తులు మొక్కిన మొక్కు ద్వారా కోడేలు పెద్ద ఎత్తున వస్తున్న క్రమంలో రైతులకు ప్రతి ఒక్క రైతుకు రెండు కోడెలు ఇవ్వాలని ఆదేశించినా ప్రభుత్వమే అక్రమంగా ఒక్క రైతుకే మంత్రివర్యులు కొండ సురేఖ ప్రొద్బలంతో 60 కోడేలు ఒకే వ్యక్తికి ఎందుకు ఇవ్వాల్సి వచ్చింది,కోడెలు రైతుకా...?, కోతకా...?,ఇట్టి సమాచారం నమస్తే తెలంగాణ పత్రికలో వచ్చిన దానిపైన ఈరోజు దేవస్థానం ఈవో వినోద్ రెడ్డి ని కలిసి దీనిపై తక్షణమే ప్రభుత్వం విచారణ చేయించాలని



హిందు భక్తుల మనోభావాలు కాపాడాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.

# రాజన్న సేవలో హైకోర్టు జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప



వేములవాడ డిసెంబర్ 7 (నిజం చెపుతాం) ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని హై కోర్టు జస్టిస్ దంపతులకు వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి పూల మొక్క అందించి స్వాగతించారు. ఆలయ సంప్రదాయం ప్రకారము హై కోర్టు జస్టిస్ కుటుంబం నకు అర్చకులు పూర్ణకుంభం స్వాగతం పలికారు.స్వామి వారి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కళ్యాణమండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వదించారు.ఆలయ ఏ ఈఓ శ్రవణ్ కుమార్ జిల్లా జడ్జి దంపతులకు శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.వీరి వెంట సిద్దిపేట జిల్లా ప్రిన్సిపల్ జడ్జి సాయి రమాదేవి ఉన్నారు.

# రాజన్నకోడెలను అక్రమంగా విక్రయించినట్లు వచ్చిన వార్తల్లో వాస్తవం లేదు

## - ఆలయ ఈఓ కె .వినోద్ రెడ్డి ఖండించారు

వేములవాడ డిసెంబర్ 7 (నిజం చెపుతాం) వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని కోడెలను అక్రమంగా విక్రయించినట్లు వచ్చిన వార్తల్లో నిజంలేదని రాజన్న ఆలయ ఈఓ కె వినోద్ రెడ్డి ఖండించారు.దక్షిణకాశిగా ప్రసిద్ధి చెందిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులకు ప్రీతిపాత్రమైన మొక్కు అయిన కోడె సమర్పణ వలన కోడెల సంఖ్య పెరుగుతుండటంతో జగిత్యాల రోడ్డు లోని అద్దె కోడెల నిర్వహణ కోసం ఒక గోశాల,రెండవది తిప్పాపురం లో గోశాల నిర్వహించబడుతుంది అని తెలుపుతూ భక్తుల కోడె మొక్కు కొరకు 200 కోడెలు మినహా మిగత భక్తుల విన్నపాల మేరకు మొక్కుల రూపంలో భక్తులు సమర్పించిన కోడెల నిర్వహణ నిమిత్తం విధివిధానాలను రూపొందించేందుకు ఆరు నెలల క్రితం మేలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, వేములవాడ ఆలయ ఈవో కన్వీనర్ గా, పలువురు ఇతర సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటి మార్గదర్శకాలను రూపొందించి పక్క గా రైతులకు మాత్రమే ఉచితంగా పంపిణీ చేశామన్నారు. మార్గదర్శకాల ప్రకారం పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్, సంబంధిత మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ధ్రువీకరణ పత్రం, ధ్రువీకరణ పత్రాలు నిబంధనలకు అనుగుణంగా వుంటేనే ఒక రైతుకు రెండు కోడెల చొప్పున



ఇస్తున్న విషయాన్ని ఈఓ కె వినోద్ రెడ్డి స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ మధ్యనే దేవాదాయ శాఖ అనుమతి తో కోడెల సంరక్షణ కోసం గోశాలలో సిసి ఫ్లోరింగ్, సరిపడా షెడ్లు, తాగునీటి వసతి కోసం అభివృద్ధి పనులను ప్రారంభించమాని ఈఓ వెల్లడించారు.దేవస్థానం గోశాల లో కోడెల పంపిణీ దేవాదాయ శాఖ మార్గదర్శకాల ప్రకారమే రైతులకు కోడెలను పంపిణీ చేస్తారని ఈఓ తెలుపుత, ఇందులో ఎలాంటి అవకతవకలు, అక్రమాలు జరగలేదని వేములవాడ రాజరాజేశ్వర దేవస్థానంలోని ప్రతి కోడెకు శాశ్వతమైన ట్యాగ్ వుంటుందని,అన్ని పారదర్శకంగానే కోడెల పంపిణీ జరిగిందని తెలియజేసారు.

# ఇందిరమ్మ కాలనీలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



తంగళ్లపల్లి, డిసెంబర్ 7, (నిజం చెపుతాం) తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మ కాలని గ్రామానికి చెందిన బెతి జయ వైఫ్ ఆఫ్ నాందేవ్ కి రూ.25000 రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన నాయకులు. జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గడ్డం మధుకర్ చోటు చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కును అందజేసిన స్థానిక నాయకులు. నిరుపేదల కుటుంబాల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో అండగా ఉంటుందని పేర్కొన్న చోటు. ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని మాట్లాడిన నేతలు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కె.కె మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ కి కృతజ్ఞతలు తెలిపిన బెతి జయ కుటుంబ సభ్యులు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీరాం నరేష్, మాజీ వార్డు సభ్యులు గోరింటల మాధవి రాజమల్లు, దూస మహేందర్, గాలి విరేశం, జంగంపల్లి భాగ్యలక్ష్మి, అడిగొప్పుల యమున, బొల్లి పద్మ, గజ్జెల్లి అరుణ తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజులుగా పేదలకు రగ్గుల పంపిణీ..

## - మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

వేములవాడ డిసెంబర్ 7 (నిజం చెపుతాం) దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1323 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున లక్ష్మీగణపతి కాంప్లెక్స్, రాజన్న, భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు మరియూ అన్నార్తులకు అన్నదాన, రగ్గుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా జువ్వాడి స్నేహలత వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత,కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని ట్రస్టు నిర్వాహకులు తెలియజేశారు.అన్నదాన కార్యక్రమానికి శాశ్వత సభ్యత్వం పొందాలి అనుకునే అన్నదాతలు ట్రస్టు సభ్యులను గాని, ట్రస్టు ఫోన్ నం 92469 39388 నంబరు ద్వారా సంప్రదించాలని అలాగే మీ ఇంట్లో, ఫంక్షన్ హాల్లో



తినే ఆహారపదార్థాలు మిగిలితే ట్రస్టు సభ్యులకు సమాచారం అందిస్తే వారు పేదలకు అన్నార్తులకు పంచిపెట్టడం జరుగుతుందని ట్రస్టు నిర్వాహకులు మహేష్ అన్నారు.నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నాగుల చంద్రశేఖర్, పసుల శ్రీనివాస్, పొలాస రాజేందర్, నక్క వేణు, గొండ ప్రసాద్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# సారంపల్లిలో సీఎం కప్ పోటీలు




తంగళ్లపల్లి, డిసెంబర్ 7, (నిజం చెపుతాం) తంగళ్లపల్లి మండలం సారంపల్లి గ్రామ పంచాయతీ అధ్వర్యంలో వాలిబాల్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో 4 వాలీబాల్ జట్లు క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సమీర్, ఎంపిపి హెచ్ఎమ్ రాజేష్, ఏఎంసి డైరెక్టర్ గుగ్గిళ్ళ రాములు, కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గుగ్గిళ్ళ భరత్ గౌడ్, మైనారిటీ మండల ప్రధాన కార్యదర్శి ఎండి. హనీఫ్, గడ్డమీది శ్రీనివాస్, సుంచుల కిషన్, సుంకటి సురేష్, గుగ్గిళ్ళ అభిషేక్, శరత్, సాయి తేజ, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

## వల్లిసామెత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో... పాల్గొన్నమనాలి ఠాకూర్



రామగుండం డిసెంబర్ 7.(నిజం చెపుతాం). గోదావరిఖని జీఎం కాలనీ ఉన్న వల్లిసామెత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, కల్యాణ మహోత్సవం సందర్భంగా... ఆలయ కమిటీ, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు, మక్కన్ సింగ్ సేవ సమితి చైర్మన్ శ్రీమతి మనాలి ఠాకూర్, హాజరు అయి, పట్టు వస్త్రాలు,తలంబ్రాలు అందజేసి రామగుండం లోని సబ్బండ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని, రామగుండం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని,ఆ వల్లిసామెత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణం సందర్భంగా... ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాలుష్య%శీ% సమస్యల గురించి,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారికి వినతి పత్రం



రామగుండం డిసెంబర్ 7. (నిజం చెపుతా%శీ%) రామగుండం: ఎన్ టి పి సి యాజమాన్యం వారు ముంపు గ్రామాల దృష్ట్యా ,డిసెంబర్ 19 వ తేదీన,వై,బి ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాటు చేస్తున్నందున ముందస్తుగా..ఈరోజు 39 వ డివిజన్ కార్పొరేటర్, జెట్టి జ్యోతి రమేష్, మరియు మాతంగి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు కలసి,ఎన్ టి పి సి ద్వారా.. ఏర్పడుతున్నటువంటి కాలుష్యం గురించి,అక్కడ ఉండే సమస్యల గురించి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారికి వినతి పత్రం ద్వారా...తెలపడం జరిగింది.వారు సానుకులంగా స్పందించడం జరిగింది.త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జెట్టి జ్యోతి రమేష్,కమిటీ ప్రెసిడెంట్ మారుపాక రమేష్,సెక్రటరీ కంకల దేవేందర్,కమిటీ ట్రజరరీ ఆకారపు జానకి,లక్ష్మి,తిరుపతి రెడ్డి,ప్రదీప్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం వివరాలను నమోదు చేయడం కీలకం

**- ఎలాంటి పొరపాట్లు తావివ్వద్దు.**
**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్7 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అర్హులను గుర్తించడానికి ఇండ్ల స్థలాల వివరాల నమోదు కీలకమని, నమోదు సందర్భంగా ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వద్దని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ఇంచార్జ్ సంపత్ రావు తో కలిసి జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, గ్రామ కార్యదర్శులకు పవర్ ప్రజెంటేషన్ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ఇండ్ల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇండ్ల వద్దకు వెళ్లి ఇంటి స్థలాన్ని పరిశీలించి ధ్రువీకరణ పత్రాలను, లబ్ధిదారుల ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ వివరాలను సేకరించాలని సూచించారు. లబ్ధిదారులు ఇండ్ల వద్ద లేని పక్షంలో వలస వెళ్లిన వారికి సెల్ ఫోన్ ద్వారా వివరాలను సేకరించాలని, వివరాల సేకరణను ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని తెలిపారు. నిర్దేశించిన గడువు లోగా వివరాలను సేకరించాలని, ఎలాంటి తప్పులు లేకుండా పూర్తిచేయాలని అన్నారు. సేకరించిన వివరాలను వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని, ఆన్లైన్లో నమోదు చేసే సమయం లో ఎలాంటి సమస్య తలెత్తిన సంబంధిత ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. గ్రామాలలో చేపట్టిన వివరాల సేకరణ పూర్తి సమాచారాన్ని ఎప్పటికి అప్పుడు జిల్లా అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, గ్రామ కార్యదర్శులు ఆయా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రిలో మైత్రీ ట్రాన్స్ క్లినిక్ ప్రారంభం...




**- అంగన్ వాడీ కేంద్రాలలోని విద్యార్థులకు యూనిఫార్మ్స్ పంపిణీ.**
**మహబూబాబాద్ ఎమ్మెల్యే .**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 7, (నిజం న్యూస్).మహబూబాబాద్ జిల్లా ఏరియా ఆసుపత్రి నందు ట్రాన్స్ జెండర్ల కోసము మైత్రి ట్రాన్స్ క్లినిక్ ను ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ముఖ్య అతిధి గా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి గురువారము ట్రాంజెండర్స్ మైత్రి ట్రాన్స్ క్లినిక్ ను ఉపయోగించుకోవాలని వారికి సంక్షేమ పథకాలలో లబ్ధి చేకూరాలని అన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని అంగన్వాడి సెంటర్, జామాండ్లపల్లి నడివాడ అంగన్ వాడీ సెంటర్ ను ప్రారంభించి విద్యార్థులకు యూనిఫార్మ్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ధనమ్మ సిడిపిఓ, శిరీష, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట్ లకావత్ డాక్టర్ జగదీష్ భానోత్, ట్రాన్స్ జెండర్ జిల్లా అధ్యక్షులు వర్షా ఉపాధ్యక్షులు హరిణి పావని వాహిని స్వప్న పాల్గొన్నారు.

# టెండర్ల,? లోపాయ కారి ఒప్పందాలా?...

**- విశ్రాంత ఉద్యోగస్తుల ఆఫీస్ ముందు కట్టిన రూములకు టెండర్లు పిలుస్తారా? లేక మున్సిపాలిటీ వారి లోపాయ కారి ఒప్పందాలా?**
**- రూములు కట్టి కూడా నెలలు గడుస్తున్నా మున్సిపాలిటీ వారి ఉలుకులేదు, పలుకు లేదు.**
**- వాటికి టెండర్లు పిలుస్తామని మున్సిపల్ చైర్మన్ చెప్పగా ఇప్పటివరకు కూడా టెండర్లు పిలిచిన పాపాన పోలేదు.**
**- మానుకోట మున్సిపాలిటీలో అసలు ఏమి జరుగుతుంది?**
**- గత సంవత్సరమున్నర క్రితం మానుకోట పట్టణానికి నడిబొడ్డున ఉన్న అత్యంత విలువైన భూమి లో ఇంటిగ్రేటెడ్ షాపులను నిర్మించారు.**
**- అవి ఇంతవరకు ప్రారంభానికి నోచుకోలేదు.**
**- మానుకోట మున్సిపాలిటీ అత్యంత విలువైన భూములలో ప్రభుత్వ ధనాన్ని కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మాణాలు చేయడం ప్రారంభాలు చేయకుండా వాటిని వదిలేయడం.**
**- ఇది మనుకోట మున్సిపాలిటీ నిర్వాకం.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 7,( నిజం న్యూస్).మహబూబాబాద్ పట్టణ %శీ% నడిబొడ్డున, తహసిల్ కార్యాలయం ఎదురుగా, విశ్రాంత ఉద్యోగస్తుల భవనం ఎదురుగా మూడు షెటర్స్ తో సుమారు 20 లక్షల పైగా నిర్మించిన రెండంతస్తుల భవన %శీ% నిర్మాణం పూర్తి అయి రెండు నెలలు కావస్తున్న ప్రారంభానికి నోచుకోలేదు.స్థానిక మున్సిపాలిటీ ఎక్కడైనా కొత్త బిల్డింగులు కట్టించిన అవి ప్రారంభానికి నోచుకోలేకపోవడం విశేషం. అలాంటిదే పట్టణంలో ఇంటిగ్రేటెడ్ రూములు కట్టి ఇప్పటికి రెండు సంవత్సరాలు కావస్తున్న ఈనాటికీ అందులో కూరగాయల వాళ్లే కానీ, మటన్ చికెన్ వాళ్లే కానీ, పూల పండ్ల వాళ్లే కానీ, మిగతా వాళ్లే కానీ అందులో ప్రవేశానికి నోచుకోలేకపోయారు. అసలు ఇవి ప్రారంభం చేయడానికి స్థానిక మున్సిపాలిటీ అధికారులకు, చైర్మన్ కు ఏమి అడ్డొస్తుందో తెలియడం లేదు. ఇంటిగ్రేటెడ్ షాపులకు నాలుగున్నర కోట్లు పెట్టి నిర్మాణాలు చేపట్టారు. ఈరోజు అందులో చీకటి పడ్డదంటే తాగుబోతులకు అడ్డగా మారింది. శృంగార పురుషులకు పెట్టని కోట లాగా అయింది. కోట్లు పెట్టి కట్టనైతే కట్టారు కానీ వాటి సంరక్షణను గాలికి వదిలేశారు. ప్రారంభానికి నోచుకోక, మమ్ములను పట్టించుకునే నాధుడే లేడా? అంటూ వచ్చిపోయే ప్రజానీకాన్ని చూసి వెక్కిరిస్తున్నాయి. ప్రభుత్వంలో ఎన్నో డిపార్ట్మెంట్లకు భవనాలు లేక కిరాయి ఇళ్లలో ఉండి పరిపాలన కొనసాగిస్తున్నాయి. అలాంటిది ఎంతో విలువైన భూములలో ఇంటిగ్రేటెడ్ షాపులు కట్టి వాటి సంరక్షణ లేక, అది ప్రారంభానికి నోచుకోలేక అశ్లీల కార్యక్రమాలకు నేలవైనాయి. పట్టణంలోని మరో విలువైన భూమి గాంధీ పార్క్. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కట్టాలని అక్కడ ఉన్న కూరగాయల మార్కెట్ ను ఉన్నఫలంగా గాంధీ పార్క్ తరలించి, అక్కడ ఒక్కొక్క రూమ్ కు షెటర్లు (రేకుల షెడ్డు) వేసి కూరగాయల మార్కెట్ ను హుటాహుటిన అక్కడికి తరలించారు. ఏ పార్టీలైనా భారీ బహిరంగ సభ పెట్టాలి అనుకున్నప్పుడు గాంధీ పార్కులో పెట్టేవారు. అలాంటిది మున్సిపాలిటీ కమిషనర్, చైర్మన్ ల నిర్వాహకం వల్ల ఇటు ఇంటిగ్రేటెడ్ రూములు కట్టిన స్థలం, అటు గాంధీ పార్క్ రెంటికి చెడ్డ రేవడిలా తయారైంది. వీటికి బాధ్యులు ఎవరు?. లక్షలాది రూపాయల



ప్రజాధనాన్ని హెచ్చించి ఈ విధంగా నిర్మిస్తున్న భవనాలు ప్రారంభానికి నోచుకోక, వెలవెల పోతున్నా యి. గత పది సంవత్సరాల క్రితం మేజర్ గ్రామపంచాయతీ గా ఉన్న మహబూబాబాద్ ప్రస్తుతం మానుకోట చుట్టూ ఎటు అయిదు కిలోమీటర్లు చిన్న చిన్న గ్రామాలను కలుపుకొని మేజర్ మున్సిపాలిటీగా రూపాంతరం చెందింది. మేజర్ గ్రామపంచాయతీ గా ఉన్నప్పటినుండి పట్టణ ప్రజలకు ఏ విధంగా రెండు రోజులకు ఒకసారి మంచినీరు ఇచ్చేవా రో ప్రస్తుతం అదే విధంగా మంచినీరు ఇస్తున్నారు. ఈ భవనాలకు వెచ్చించిన సుమారు ఐదు కోట్ల రూపాయలను పట్టణ మంచినీటి సమస్యపై పెడితే పట్టణ ప్రజలకు మంచినీటి సమస్య తీరును కదా!. ఎండాకాలం వస్తుందంటే మున్సిపాలిటీ ఎన్ని రోజులకు ఒకసారి మంచినీరు వదులుతారో వారికే తెలియని పరిస్థితి. ఎన్నో ప్రజా సమస్యలతో సతమతమవుతున్న మానుకోట మున్సిపాలిటీ సుమారు 5 కోట్ల రూపాయల ను వెచ్చించి ఇంటిగ్రేటెడ్ లాంటి షాపులను కట్టడం అవసరమా? అని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇంటిగ్రేటెడ్ లాంటి షాపులు కట్టారని అనుకున్న ఈనాటికి అవి ప్రారంభానికి నోచుకోలేకపోవడం వాటి పైన పెట్టిన డబ్బు ఈ రెండు సంవత్సరాలు వృధా కావటం జరగడం చూస్తుంటే తలా తోక లేని ఆలోచనలతో పట్టణ మున్సిపాలిటీ వ్యవహరించడం శోచనీయం. ఈ ప్రశ్నలకు జవాబు చెప్పే నాధుడే లేడా?.

## ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలలో అట్టహాసంగా ప్రారంభమైన సీఎం కప్ క్రీడలు

**- ముఖ్య అతిథులుగా హాజరైన మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, ఎంపీడీవో శ్రీవాణి**

చెన్నరావు పేట్ రిపోర్టర్ డిసెంబర్ 7(నిజం చెపుతాము )చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం కప్ క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభం అయినాయి.హెచ్ఎం తేజావత్ జయ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా. బాలకృష్ణ, చెన్నారావుపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీవాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ యువతలో సామూహికతను, సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు, రేపు గ్రామస్థాయిలో సీఎం క్రీడా పోటీలు నిర్వహించనున్నారని తెలిపారు.ఆరోగ్యవంతమైన జీవనశైలి, క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం మరియు మానసిక స్థితి మెరుగు పడుతుందని, గ్రామీణ ప్రాంతాల్లోని యువత ప్రతిభను గుర్తించి వారికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పించడం సీఎం కప్ క్రీడల ప్రధాన ఉద్దేశం అన్నారు.ఈ పోటీలు నాలుగు దశలుగా జరుగుతాయని గ్రామ స్థాయి పోటీలు: డిసెంబర్ 7-8 తేదీల్లో, మండల స్థాయి పోటీలు: డిసెంబర్ 10-12 తేది లలో,జిల్లా స్థాయి పోటీలు డిసెంబర్ 16-21 తేది లలో అనంతరం రాష్ట్రస్థాయి పోటీలు జరుగుతాయన్నారు.ఎంపీడీవో శ్రీవాణి మాట్లాడుతూ క్రీడలతో పరిపూర్ణ ఆరోగ్యం సాకారమవుతుందని, ప్రతిరోజు గంటపాటు విద్యార్థులు, యువకులు క్రీడలకు తమ సమయాన్ని కేటాయించాలన్నారు. సెల్ ఫోన్ గేమ్ లకు స్వస్తి చెప్పాలని, శారీరక మానసిక వికాసం పెంపొందించే క్రీడలపై దృష్టి సారించాలన్నారు. ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం జయ మాట్లాడుతూ ప్రతిరోజు విద్యార్థులకు తమ పాఠశాలలో క్రీడా పీరియడ్ ఉంటుందని, గత రెండు నెలల్లో 12 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయికి వెళ్లారని తెలిపారు. విద్యార్థులు పాఠశాల దశ నుండే క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలన్నారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణంరాజు, కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు బాషు మియా, పరికి మధు, ఉప్పరపల్లి హై స్కూల్ అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ చింతకింది సుజాత, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థి జి. సాత్విక తన తోటి




విద్యార్థులతో చేసిన యోగా విన్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.ఉప్పరపల్లి హై స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న ఆధ్వర్యంలో కబడ్డీ, ఖోఖో క్రీడలను నిర్వహించారు. ఉప్పరపల్లి గ్రామానికి చెందిన యువతీ యువకులు ఉత్సాహంగా క్రీడలలో పాల్గొన్నారు.

## పాఠశాలల్లో లిటిల్ టీచర్ విధానాన్ని ప్రోత్సహించాలి...

**-డి ఈ ఓ డాక్టర్ రవీందర్ రెడ్డి.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 7,( నిజం న్యూస్)మహబూబాబాద్ నియోజకవర్గంలోనిజిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల కొత్తూర్ -సి నందు నిర్వహించిన స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి డి ఈ ఓ, ముఖ్య అతిధిగా వచ్చి విద్యార్థులతో మాట్లాడుతూ, పాఠశాలకు రోజు రావాలని 100% హాజరు ఉండాలని,గ్రూప్ రీడింగ్ వధానాన్నిపెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థుల నోట్సునుపరిశీలించారు.విద్యార్థులను సబ్జెక్ట్ పరమైన అంశాలను అడిగి విద్యార్థులకు పలు సూచనలు చేశారు.అలాగే లిటిల్ టీచర్ విధానం లో తరగతిలోని ప్రతీ విద్యార్థి నిర్ణీత సమయంలో ఒక అంశాన్ని ఎంచుకుని సహచర విద్యార్థులకు బోధించాలని అన్నారు.దీని వల్ల విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు సంబంధిత సబ్జెక్ట్ పట్ల భయం తొలిగిపోయి ఇష్టం కలుగుతుందని,విషయ సామర్థ్యం పెరుగుతుందని ఇది విద్యార్థులకు చాలా ఉపయోగపడుతుందని సూచించారు.తదనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ, పిల్లల పట్ల సానుకూల వైఖరులను ప్రదర్శిస్తూ వారి వెన్ను తట్టి ప్రోత్సహించాలని, ప్రతీ పిల్లవాడు చదవడం ,రాయడం లో ముందంజలో ఉండాలని వారిని అలా ఉండేలా చూడాలని చెప్తూ రోజు స్లిప్ టెస్ట్ లు,చాప్టర్ పూర్తికాగానే చాప్టర్ టెస్ట్ లు నిర్వహించాలని,అలాగే పిల్లలతో ఆరోగ్యకరమైన సంబంధాలను కలిగి ఉండి వారి అభివృద్ధికి దోహద పడాలని సూచించారు. కాంపల్లి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థుల తో పాటు మధ్యాహ్న భోజనాన్ని భోజనం చేశారు అదేవిధంగా కొత్తూరు ప్రాథమిక పాఠశాలను మరియు కంపల్లి ప్రాథమిక పాఠశాలలను కూడా తనిఖీ చేశారు కురవి మండలం మోదుగుల గూడెం ఉన్నత పాఠశాలలో సందర్శించి అక్కడ పదవ తరగతి విద్యార్థులతో పరీక్షలకు ఎలా సన్నద్ధమవ్వాలో వారికి తెలియజేశారు ఇంకా ఈ కార్యక్రమంలో సిరోల్ మండల విద్యాశాఖ అధికారి ఇస్లావత్ లచ్చిరాం నాయక్ , ఏ సి జి, మందుల శ్రీరాములు, సైన్స్ ఆఫీసర్ అప్పారావు, ప్రధానోపాధ్యాయురాలు అరుణ , ఉపాధ్యాయులు



వీరన్న,సత్యనారాయణ,విద్యాసాగర్,రాజ్యలక్ష్మి,ముంతాజ్ బేగం,రహీముద్దీన్, బిక్షం తదితరులు పాల్గొన్నారు

## కమీషనరేట్ ఆర్మ్డ్ హెడ్ క్వార్టర్స్ ని తనిఖీ చేసిన అడిషనల్ డీసీపీ అడ్మిన్...







రామగుండం డిసెంబర్ 7.( నిజం చెపుతా%శీ%). క్రమశిక్షణ తో కష్టపడితేనే జీవితంలో ఉన్నత స్థానంలో ఉంటారుఏమైనా సమస్యలుంటే నేరుగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావచ్చు: అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజురామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్,ఐజి ఆదేశాల మేరకు ఈ రోజు అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు రామగుండం పోలీస్ కమీషనరేట్ అర్మడ్ హెడ్ క్వార్టర్స్ లో వార్షిక తనిఖీ లలో భాగంగా సాయుధ ధళ పోలీసుల సమీకరణ కవాతు కి ముఖ్య అతిథి గా హాజరై గౌరవ వదనం స్వీకరించి తరువాత ఆర్మ్డ్ రిజర్వ్/ సాయుధ దళాల సిబ్బంది టర్న్ అవుట్ పరిశీలించి కొంతమంది సిబ్బంది కి రివార్డ్ ప్రకటించడం జరిగింది. అనంతరం సెర్మోనల్ డ్రిల్ సిబ్బంది ప్రదర్శించిన పరేడ్ పరిశీలించారు. తరువాత సిబ్బంది తో మాట్లాడి సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. సిబ్బంది చెప్పిన సమస్యలను మరియు పోలీస్ వెల్ఫేర్ లను కూడా త్వరలో పరిష్కారించడం జరుగుతుంది అని తెలిపారు.ఏఆర్ సిబ్బంది ఒక్క ఏఆర్ డ్యూటీనే కాకుండా సివిల్ సిబ్బంది కి సహాయం గా విధులు చేస్తున్నారన్నారు. క్రమశిక్షణతో పనిచేస్తూ ఆ రంగాలకు మంచి పేరు తెస్తున్నారన్నారు. లా అండ్ ఆర్డర్ పోలీసులతో సమానంగా పని చేస్తున్నారన్నారు. ఏమైనా సమస్యలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలన్నారు. క్రమశిక్షణ తో కష్టపడితేనే జీవితంలో ఉన్నత స్థానం లో ఉంటారన్నారు. అనంతరం ఆర్మ్డ్ హెడ్ క్వార్టర్స్,ఆర్ఐ ఆఫీస్,రికార్డ్స్,బెల్లఫ్ ఆర్మ్స్,బీడీ టీమ్, డాగ్ స్క్వాడ్ లను తనిఖీ చేశారు.సిబ్బంది డ్యూటీ ల గురించి అడగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసిపి ప్రతాప్ , ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్,మల్లేశం, సంపత్, ఆర్ ఎస్ఐ లు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ కు విజయోత్సవ శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ఓబిసి కన్వీనర్ గరిక సుధాకర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ డిసెంబర్ 7 (నిజం చెబుతాం) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరము పాలన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ఓబిసి కన్వీనర్ గరిక సుధాకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల్లో చేయని అభివృద్ధి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సరంలో చేసి నిరూపించింది అని అన్నారు ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర కన్వీనర్ గరిక సుధాకర్... మేడ్చల్ జిల్లా లీగల్ సెల్ వైస్ చైర్మన్.. శ్రీధర్ రెడ్డి.(బాలు బి ).. కాంగ్రెస్ నాయకులు ఏరువ అశోక్ బండ వినేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల యాప్ ను మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తో కలిసి ప్రారంభించిన పట్లోళ్ల సంజీవరెడ్డి

సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతి నిధి తుక్కారెడ్డి డిసెంబర్ 07 (నిజం చెపుతాం ) నారాయణఖేడ్ నియోజకవర్గం శంకరంపెట్ మండల పరిధిలోని చిలపల్లి గ్రామం లో ఈరోజు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల యాప్ ను మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీమతి కొండ సురేఖ తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మరియు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తో కలిసి ప్రారంభించిన లి శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా ప్రతి ఒక్కరికీ ఇండ్లను ఇస్తాం అని అన్నారు.తెలంగాణ లోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లను మొదటి విడతలో ప్రతి నియోజకవర్గనికి అందివ్వడం జరుగుతుంది అలాగే ఎమ్మెల్యే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రిగారికి మా నారాయణఖేడ్ నియోజకవర్గానికి అదనంగా కొన్ని ఇండ్లను ఎక్కువగా ఇవ్వాలని మంత్రిని కోరారు. ముఖ్యంగా మెదక్ జిల్లాలో మ నారాయణఖేడ్ నియోజకవర్గన్ని చిలపల్లి గ్రామాన్ని ఇట్టి కార్యక్రమం కోసం ఏంచుకున్నదుకు మంత్రి కి మరియు కలెక్టర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల నారాయణఖేడ్ నియోజకవర్గ ఇన్చార్జి టిపిసిసి అధికార ప్రతినిధి లోకేష్ యాదవ్. మధుసూధన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,నరగౌడ,సంగమేశ్వర సెట్,మాజీ సర్పంచ్లు,పెరుమాళ్ గౌడ్,సంతు సెట్, సంగయ్య మాజీ ఉప సర్పంచ్,శంకర్ ముదిరాజ్, కుంట్ల రాములు, హరి ప్రసాద్ రెడ్డి, దంతేల శ్రీనివాస్ చీకట్ల జయేందర్ మరియు ప్రజాప్రతినిధులు తదితర నాయకులు చీలపల్లి గ్రామ ప్రజలు మరియు మెదక్ జిల్లా ప్రభుత్వ ఉన్నత అధికారులు పాల్గొన్నారు



## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి

సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతి నిది తుక్కా రెడ్డి డిసెంబర్07(నిజం చెపుతాం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం లో ఈరోజు టీ యు ఐ ఎఫ్ డి సి ద్వారా 20 కోట్ల రూపాయల నిధులతో నారాయణఖేడ్ పట్టణంలోని 14 వ మరియు 2వ వార్డులలో(మంగల్ పెట్)నూతన సీసీ రోడ్లకు మరియు సీసీ మురికి కాలువల నిర్మాణ పనులకు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపెడతాం గత పాలకుల నిర్లక్ష్యం వలన నారాయణఖేడ్ పట్టణాన్ని పూర్తిగా అభివృద్ధికి నోచుకోలేదు ప్రభుత్వం లో నారాయణఖేడ్ పట్టణాన్ని అభివృద్ధి చేసి ప్రతి కాలనీలో సిసి రోడ్లు మరియు డ్రైనేజీ కాలువలను నిర్మిస్తామని ఎమ్మెల్యే అన్నారు. అలాగే నారాయణఖేడ్ పట్టణంలోని జుకల్ శివారులో గల ఫారెస్ట్ లో అర్బన్ ఫారెస్ట్



డెవలప్మెంట్ కింద 100 ఎకరాలలో ఐదు కోట్ల నిద్దులతో అన్ని సౌకర్యాలు కలిగిన పార్కును ఏర్పాటు చేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు లోకేష్ యాదవ్ మున్సిపల్ కమిషనర్ జగ్ జీవన్ గారు, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్, వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, మరియు వివేకానంద, రాజేష్, మాజిద్, నర్సింలు, హన్మ%శీ%ద్లు,సద్దాం, రామకృష్ణ,అభిషేక్ షెట్కర్ కౌన్సిలర్లు, తహేర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,పండరి రెడ్డి, ముంతాజ్ సెట్, మాజీ ఎంపీటీసీ లు,సత్యనారాయణ సెట్, శంకర ముదిరాజ్,యాదవ రెడ్డి మాజీ సర్పంచ్,అశోక్ రెడ్డి పి ఏ సి ఎస్ ఛైర్మెన్,కట్టకింద సంజీవ రెడ్డి,సత్యం సెట్, షారుఖాన్, సుబుర్, ఫాయాజ్,బొడ్డు అంజయ్య,శెట్టి శంకర్ పాటిల్,అంజయ్య ముదిరాజ్,గోవర్ధన్, తదితర నాయకులు పాల్గొన్నారు

## మల్లాపూర్ డివిజన్ పరిధిలో దశల వారిగా అభివృద్ధి పరుస్తా

**- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 7 (నిజం చెబుతాం) శనివారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ భవాని నగర్ కాలనీలో 25 లక్షల నిధులతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్, స్థానిక కాలనీ వాసులు ధర్మారెడ్డి, కుంటి కృష్ణ, ఇస్మాయిల్, ముత్యంరెడ్డి, జమ్మయ్య, వెంకటరెడ్డి, మధు, తదితరులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పైళ్ల ప్రవీణ్ కుమార్, ఉస్మాన్, సీతాల వీరస్వామి, రఘు, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘాల ఐక్యత కోసం కృషి చేస్తాం...

**- మాషా ప్రకారం చట్టసభల్లో వాటా కోసం పోరాడుదాం,**

**- అఖిలభారత పద్మశాలి సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు ఈగ మల్లేశం**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్, డిసెంబరు 7( నిజం చెబుతాం )పద్మశాలి సంఘాల ఐక్యతకు కృషి చేస్తున్నట్లు అఖిలభారత పద్మశాలి సంఘం పూర్వజాతీయ అధ్యక్షులు ఈగ మల్లేశం పిలుపునిచ్చారు శనివారం ఉదయం ఉప్పల్ ఈస్ట్ కళ్యాణపురి కమ్యూనిటీ హాల్లో ఉప్పల్ నియోజకవర్గం పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. ఉప్పల్ నియోజకవర్గం స్థాయి పద్మశాలి సంఘాల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిధి గా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇక ఒకే ఒక పద్మశాలి సంఘం ఉంటుందని అదే తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అని గతంలో ఉన్న అన్ని సంఘాలను ఐక్యం చేస్తూ రాష్ట్రస్థాయిలో సమన్వయ కార్యక్రమాలు నడుస్తున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 12 శాతానికి పైబడి పద్మశాలి సమాజం ఉందని అదే దామాషాలో చట్టసభల్లో వాటా తీసుకోవడానికి తెలంగాణ పద్మశాలి సమాజం తగు కృషి చేస్తుందని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సామాజిక వర్గాల వారీగా రాజకీయాలు నడుస్తున్నట్లు ప్రస్తుత తరుణంలో చట్టసభల్లో తగు వాటాకై పద్మశాలి సమాజాన్ని చైతన్యం చేయుట కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఈ సమావేశంలో ఇటీవల తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘానికి జరిగిన ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో అధ్యక్షునిగా గెలుపొందిన వల్కాటి రాజ్ కుమార్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై మాట్లాడుతూ తనను అత్యంత మెజార్టీతో గెలిపించిన పద్మశాలి కుల బంధువులందరికీ కృతజ్ఞతలు చెప్పారు.అందరి అభిష్టాల ప్రకారం తాను పద్మశాలీల అభివృద్ధి కోసం కృషి చేస్తానని అందరినీ ఐక్యం చేస్తానని తెలిపారు. ఈనెల 17న హరిహర కళాభవన్ లో జరిగే పూర్తి రాష్ట్రస్థాయి కమిటీ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి అందరూ హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమానికి దేవ సాని బాలచందర్ సమన్వయ కర్త గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి సంఘాల ఐక్యత కృషి చేస్తున్న ఈగ మల్లేశం ను అభినందించారు. ఈ కార్యక్రమంలో చిల్కానగర్, బోడుప్పల్, నాచారం, మల్లాపూర్ తదితర కాలనీల పద్మశాలి సంఘం పెద్దలు వడ్డేపల్లి కిషోర్, పాశి కంటి మల్లేశం, సాయిని అమృతం, పున్న సత్యనారాయణ, వర్కాల వెంకట స్వామి, బిక్షపతి, సకినాల ప్రసాద్, బోడ విద్యాసాగర్, బెజగం శ్రీనివాస్



, పెండెం నాగార్జున,కోడెం రమేష్, సుల్తాని జగన్నాథం, దాసరి శ్రీనివాస్, రాచకొండ శివకుమార్, క్యాతం శ్రీనివాస్, ఆలె నరేందర్ లతోపాటు పెద్ద ఎత్తున పద్మశాలి సంఘం నేతలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన పాక శివ




వెల్గటూర్ డిసెంబర్ 07(నిజం చెపుతాం ) వెల్గటూర్ మండలంలోని చెగ్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి ప్రభాకర్, పిడి మహేష్ తెలిపారు.నవంబర్ 27న కరీంనగర్ లో జరిగిన జోనల్ లెవెల్ 17 సంవత్సరాల బాలబాలికల పోటీల్లో పాక శివ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకి ఎంపికైనట్లు వివరించారు. ఈ నెల 7 నుండి 9 వరకు ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు.పాఠశాల నుండి ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సామల కవిత, కమిటీ సభ్యులు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.

## శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ డిసెంబర్ 7 (నిజం చెబుతాం)చిలుక నగర్ లో శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది,అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో మహా భాగ్యమని రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గం ప్రజలపై ముఖ్యంగా చిల్కానగర్ డివిజన్ ప్రజలపై ఉండాలని అన్నారు కార్పొరేటర్ గీత ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లోని రేణుక ఎల్లమ్మ దేవాలయ పునః నిర్మాణ భాగంలో నూతన విగ్రహాన్ని ఇచ్చే అవకాశం మాకు దొరకడం ఎంతో మహాభాగ్యం అన్నారు రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆశీస్సులు చిలకనగర్ డివిజన్ ప్రజలందరిపై ఉండాలని



కోరుకున్నామని తెలిపారు,కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు చిల్కానగర్ డివిజన్ పుర ప్రముఖులు మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

## కెసిఆర్ కు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కు రేవంత్ సర్కార్ నుంచి అధికారిక ఆహ్వానం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్డిసెంబర్ 7 ( నిజం చెబుతాం) తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ను తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కు రేవంత్ ప్రభుత్వం తరపున అధికారికంగా ఆహ్వానించిన మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభాకర్‌కు లంచ్ ఏర్పాటు చేసి గౌరవించిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు

## చిలుక నగర్ (చిలికేశ్వర) హరి హర క్షేత్రంలో ఉప ఆలయాలకు శంకు పూజా,,,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 7(నిజం చెబుతాం)హరిహర క్షేత్రం శ్రీ చిలుకశ్వేర గాయత్రి అంజనేయు స్వామి దేవాలయం పున్నరునిర్మాణంలో భాగంగా శనివారం ఉప ఆలయములకు శంకు పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గాయత్రి దేవి అమ్మవారి ఆలయం, శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం శ్రీ అయ్యప్ప స్వామి గర్భఆలయములకు శంకుస్థాపన చేసి శంకులను స్థాపించడం జరిగింది. ఆలయకమిటీ చిల్కానగర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రోమకర్ రెడ్డి దంపతులు అయ్యప్ప సేవా సమితి చిల్కానగర్ స్వాములవారు చేతుల మీదుగా ఆలయ ప్రధాన అర్చకులు పూజరి ఉదయ్ కుమార్ శర్మ సమక్షంలో శంకులను స్థాపించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్ , కోశాధికారి అమృత్ రావు, ఉపా కోశాధికారి ఆడెపు అంజయ్య, గోనె అంజయ్య , కావాలి నర్సింహ్మా, పి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామం లో అలరించిన భరతనాట్యం...




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 7 (నిజం చెబుతాం)ఉప్పల్ మినీ శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం గీత రెడ్డి శిష్య బృందం చే భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాంజలి, అలరిపు, మూషిక వాహన, ముద్దుగారే యశోద, నటేశ కౌతం, భైరవి శతకం, ఆనంద నర్తన గణపతిమ్, భో శంభో, కాళీ కౌత్వం, నాగ స్తుతి, గజాననయుతం, త్రిమాత కౌత్వం, చక్కని తల్లికి మొదలైన అంశాలను అనేక రెడ్డి, ఇషితా, శ్రీలక్ష్మి, శ్రీలత, ఆమోద, రిత్విజ, వంశ శ్లోక, సాన్విక, నక్షత్ర, అదితి, గాయత్రీ, ప్రవస్తి కళాకారులు ప్రదర్శించి మెప్పించారు.



## యూత్ కాంగ్రెస్ అధ్యక్షునికి సన్మానం చేసిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శైలందర్ రెడ్డి



**- నన్ను 2వ సారి ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములు. పూదారి రమేష్**

వెల్గటూర్ డిసెంబర్ 07(నిజం చెపుతాం )వెల్గటూర్ ఉమ్మడి మండలం యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా 2 వ సారి ఎన్నికైన పూదారి రమేష్ ని వెల్గటూర్ ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి,సన్మానించారు. ఈ కార్యక్రమం లో వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి,గుమ్ముల వెంకటేష్, డాక్టర్ శ్రీనివాస్, రాజేందర్ వివిధ గ్రామ అధ్యక్షులు కూసా లక్ష్మణ్, దుంపట సత్యం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జూపాక ప్రవీణ్, బిసాగోని హరీష్,జూపాక ప్రవీణ్,తదితరులు పాల్గోన్నారు

## శ్రీ సుబ్రహ్మణ్య షష్టి పూజా కార్యక్రమంలో పాల్గొన్న పిర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 7 ( నిజం చెబుతాం)శ్రీ కార్యసిద్ధి గణపతి దేవాలయం,పీర్జాదిగూడ, వరంగల్ హైవే సిపిఆర్ ఐ ఎదురుగా జరిగిన శ్రీ సుబ్రహ్మణ్య షష్ఠి మహోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మేయర్ అమర్ సింగ్ .ఈ వేడుకలు భక్తుల మధ్య అత్యంత ఉత్సాహంగా జరిగాయి.మేయర్ అమర్ సింగ్ ప్రత్యేక పూజలు నిర్వహించి,భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ మహోత్సవం వేడుకలలో సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి,పాశం బుచ్చి యాదవ్,తవిటి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు దుస్తూలు పంపిణీ

## - ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: డిసెంబర్ 7 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మద్దులగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు దుస్తూలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి ఘన స్వాగతం పలికి పుష్పగుర్చాలని అందజేసి శాలువాతో సత్కరించారు అనంతరం జ్యోతి జ్వాలను వెలిగించి పిల్లలకు దుస్తులు పంపిణీ చేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు యొక్క కార్యక్రమానికి సిడిపిఓ జయలక్ష్మి, సెక్షన్ సూపర్వైజర్స్ హైమావతి, సుశీల,రాజమణి,భద్రమ్మ, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,మహిళ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# మణుగూరు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ఆఫీస్ నందు నెలవారీ నేర సమీక్ష సమావేశం

## - డి.ఎస్.పి రవీందర్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ డిసెంబర్ 7 (నిజం చెపుతాం) భద్రాద్రి కోతగూడెం జిల్లా మణుగూరు సబ్ డివిజనల్ అధికారి రవీందర్ రెడ్డి సబ్ డివిజనల్ అన్ని పోలీస్ స్టేషన్లో ని అధికారులతో డీఎస్పీ కార్యాలయంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించినారు. ఇట్టి సమీక్ష సమావేశంలో అధికారులకు కేసుల ఇన్వెస్టిగేషన్ లో తగు సూచనలు ఇచ్చి బాధితులకు న్యాయం చేయ్యాలని తెలిపారు. పెండింగ్ కేసులు తగ్గించాలని పోలీస్ ఆధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మణుగూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్ సతీష్ కుమార్, అశ్వాపురం స్టేషన్ హౌస్ ఆఫీసర్ జి అశోక్, ఏడూళ్ల బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వి వెంకటేశ్వరరావు, ఎస్పై రాజ్ కుమార్, కరకగూడెం ఎస్ఐ ఏ రాజేందర్, అశ్వాపురం ఎస్ఐ పి తిరుపతిరావు, సంబంధిత పోలీస్ స్టేషన్ రైటర్లు డిఎస్పీ ఆఫీస్ సిబ్బంది హాజరైయ్యారు.

# సీఎం కప్ టోర్నీ పవర్ లిఫ్టింగ్ స్టేట్ కాంపిటీషన్ కి ఎంపికైన గోగ్గలి లక్ష్మీ ప్రణయ్ ని సన్మానించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: డిసెంబర్ 7 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ నందు కరకగూడెం మండలం కి చెందిన గోగ్గలి లక్ష్మీ ప్రణయ్ ఇటీవల హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో నవంబర్ 30 వ తేదీన జరిగిన వెయిట్ లిఫ్టింగ్ ట్రైల్ విభాగంలో రెండో స్థానం లో నిలిచిన లక్ష్మి ప్రణయ్ సిల్వర్ మెడల్ దక్కించుకొని స్టేట్ పోటీలకు ఎంపికైన సందర్భంగా మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లక్ష్మీ ప్రణయ్ ని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి కరకగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు యర్ర సురేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేసిన తెలంగాణ వడ్డెరసం ఘంనాయకులు



భద్రాచలం డిసెంబర్ 7( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు చైర్మన్ శివరాత్రి అయిలమల్లు,ఆదేశాల మేరకు వడ్డెర ఎస్టీ సాధనకై ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందించే కార్యక్రమంలో భాగంగా శనివారంభద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే వెంకట్రావు,ని వారి క్యాంప్ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు తదనంతరంరాష్ట్ర కార్యదర్శి గుర్రం శ్రీనివాస్,మాట్లాడుతూ అణగారిన తెలంగాణ వడ్డెర నవ్య తెగ గత 44 సంవత్సరాలుగా ఎస్టీ డిమాండ్ కోసం పోరాడుతున్నాముఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి,వడ్డెర కులాన్ని ఎస్టిలో చేర్పిస్తామని బహిరంగ సభలో ప్రకటించారు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాహుల్ గాంధీ, వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేరుస్తామని బహిరంగ సభలో ప్రకటించారు కాంగ్రెస్ పార్టీ 2023 మేనిఫెస్టోలో వడ్డెర కులానికి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి సరిపడా నిధులు ఇస్తామని మేనిఫెస్టోలో పొందుపరిచారు గతంలో జరిగిన తెలంగాణ మంత్రి వర్గ సమావేశంలో 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ రానున్న అసెంబ్లీ సమావేశాల్లో వడ్డెర కులాన్ని ఎస్టిలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని డిమాండ్ చేశారుఈకార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఓర్సు సైదులు, భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు గుంజా గురవయ్య, అశ్వాపురం మండలం అధ్యక్షులు దేరంగుల వెంకన్న, బూర్గంపాడు మండలం అధ్యక్షుడు తమ్మిశెట్టి ఏసు పాదం, అలాగే కుల పెద్దలు పాల్గొనడం జరిగింది.

# ఆధ్యాత్మిక అమోఘం... సుబ్రహ్మణ్యేశ్వరుడి కళ్యాణ మహోత్సవం.

**- వేకువ జాము నుండే సుబ్రహ్మణ్యేశ్వరుడి ఆలయంలో మహిళా భక్తుల కోలాహలం.**

**- భక్తులకు సేవలందించిన "మాగంటి" కుటుంబం.**

**- శివనామ స్మరణంతో మార్మోగిన ఆలయ పరిసర ప్రాంతం.**

భద్రాచలం డిసెంబర్ 7 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఆధ్యాత్మిక అమోఘం అనిపించేలా శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరుడి కళ్యాణ మహోత్సవం కన్నుల పండగల కమనీయంగా సాగింది. శనివారం భద్రాచలం పట్టణంలోని సాయిబాబా గుడి ఎదురుగా కొలువై ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం శతభి నక్షత్రం కన్య లగ్న ముందు శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించగా వందలాదిమంది భక్తులు స్వామివారికల్యాణమహోత్సవంలో పాల్గొని ఆధ్యాత్మిక చింతతో భక్తిశ్రద్ధలతో కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఉదయం 5 గంటలకే మేలుకొలుపు సేవ అనంతరం స్వామివారికి భక్తుల సమక్షంలో రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ అష్టోత్తర నామార్చన పూజలు ఆలయ అర్చకులు నిర్వహించి నాగదేవతల వద్ద ప్రత్యేక పూజలు జరిపించారు. మధ్యాహ్నం నుండే కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లను ప్రారంభించి స్వామివారిని ఊరేగింపుగా కళ్యాణ వేదిక వద్దకు తీసుకువచ్చి సాయంత్రం 5:30 నిమిషాలకు బ్రాహ్మణ సంప్రదాయ బద్ధంగా మంత్రనామ జపాలతో సుబ్రహ్మణ్యేశ్వర షష్టి కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు భైరవ బొట్ల వెంకటరత్నం ఆచార్యులు జరిపించారు. నాలుగు పడగల ఈశ్వర రూపంలో కొలువై ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర కళ్యాణ మహోత్సవం అంటే ఈ ప్రాంత భక్తులకు అత్యంత ప్రీతికరమైన ఉత్సవంగా భావిస్తారు. ఈ తరుణంలో గతం కంటే సంవత్సరం సంవత్సరానికి కల్యాణ మహోత్సవాన్ని తిలకించే భక్తుల సంఖ్య నానాటికి పెరుగుకుంటూ వస్తుంది. పెరుగుతున్న భక్తుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు కావలసిన సౌకర్యాలను కల్పిస్తున్నారు. భక్తులకు సేవలందించిన మాగంటి కుటుంబం శ్రీ వల్లి దేవ సేన సుబ్రహ్మణ్యేశ్వర ఆలయాన్ని పునర్మించిన నాటి నుండి ప్రతి సంవత్సరం జరిగే సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని దగ్గరుండి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను చేపించడం మాగంటి కుటుంబానికి ఆనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే. లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ కళ్యాణ మహోత్సవానికి కావలసిన ఏర్పాట్లను మాగంటి సూర్యం కుటుంబ సభ్యులే ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ఈ సంవత్సరం కూడా మాగంటి సూర్యం కుమారులైన మాగంటి శ్రీనివాస వరప్రసాద్ దంపతులు మాగంటి రమేష్ బాబు దంపతులు ఉదయం నుండి ఆలయం వద్దకు చేరుకునే భక్తులకి కావలసిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడమే కాకుండా కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులందరికీ స్వామివారి తీర్థప్రసాదాలు అందే విధంగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. కళ్యాణ మహోత్సవం తిలకించేందుకు భద్రాచలం పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి వందలాది మంది భక్తులు ఆలయ వద్దకు చేరుకోగా వచ్చిన ప్రతి



భక్తుడికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను చేపట్టారు. మాగంటి సూర్యం మనవడైన మాగంటి సాయి సూర్య సైతం ఉదయం నుండే ఆలయ పరిస ప్రాంతాలలో భక్తులకు కావలసిన ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. కళ్యాణ మహోత్సవాన్ని దృష్టిలో పెట్టుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ పరిసర ప్రాంతాలలో వాహనాలు రాకుండా ట్రాఫిక్ పోలీసు వాళ్ళు ఆంక్షలు విధించారు.

# పంచాయతీ పోలింగ్ బూత్ అభ్యంతరాలపై దరఖాస్తు స్వీకరణకు ముసాయిదా విడుదల

బోనకల్,డిసెంబర్ 7, నిజం చెపుతా%శీ%:త్వరలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతూ ఉండడంతో దానికి సంబందించి మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలలో పోలింగ్ బూత్లా జాబితాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమావత్ రమాదేవి కార్యాలయంలో విడుదల చేశారు. ఆయా గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రెటరీలు అభ్యంతరాల స్వీకరణకు ముసాయిదాను బోర్డులలో ప్రదర్శించడం జరిగింది. పోలింగ్ బూత్లపై ఏదైనా అభ్యంతరాలు ఉంటే డిసెంబర్ 12వ తేదీ లోపు సంబంధించిన కార్యాలయాలకు ఫిర్యాదు చేయవచ్చని అధికారులు తెలిపారు



# టి.ఆర్.ఎస్. (డి) ప్రజా సంకల్ప పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

## - రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ

భద్రాచలం డిసెంబర్ 7 నిజం చెబుతాం న్యూస్ ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ప్రజాసంకల్ప పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గం చర్ల మండలంలో ఆవిష్కరించడంజరిగినదితెలంగాణ ప్రజల ఆశలకు ఆశయాలకు ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పడిన తెలంగాణ నిరుద్యోగ సమస్యతో, పేదరికంతో, ఆదాయ అసమానతులతో, లోటు బడ్జెట్ తో ,పరిశ్రమలు రాక, పెట్టుబడులు రాక తెలంగాణ సబ్బండవర్గాల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పేదలకు ఇల్లు లేవు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి లేదు, రైతులకు నాణ్యమైన వ్యవసాయ విత్తనాలు , రసాయనిక, క్రిమిసంహారక మందులు లేవు. దళారీ వ్యవస్థ పెరిగిపోయింది. మార్కెట్ వ్యవస్థ క్షీణించిపోయింది. రైతుబంధు లేదు, రైతు రుణమాఫీ లేదు, రైతు ఆసరా లేదు, అన్ని వర్గాలు తెలంగాణ వచ్చిన తర్వాత వెనకబడిపోయినాయి. తెలంగాణ సబ్బండ వర్గాల ప్రజల బాధలు తెలుసుకోవడానికి జనవరి 17 నుండి పాదయాత్రను ప్రారంభిస్తున్నట్లు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ ప్రకటించారు.




# పారదర్శకతతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయింపులు చేయాలి

**- డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను గ్రామసభలో ఎంపిక చేయాలి**

**- ప్రజలకు తెలియకుండా, ప్రచారం లేకుండా, గ్రామసభ నిర్వహించడం అప్రజా స్వామీకం**

**- అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లుకేటాయించాలి**

**- లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం నివారించాలి**

**- సిపిఎం పట్టణ కమిటీ డిమాండ్**

భద్రాచలం డిసెంబర్ 7 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పారదర్శకతతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయింపులు చేయాలనీ, డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను గ్రామసభలో ఎంపిక చేయాలనీ,అర్హులైన పేదలకు డబుల్.బెడ్.రూమ్ఇండ్లుకేటాయించాలని,లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం నివారించాలనీసిపిఎం పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. శనివారం ప్రజలకు తెలియకుండా,ప్రచారం లేకుండా అధికారులు హడావిడిగా




గ్రామసభ నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక చేపట్టడం అప్రజా స్వామీక చర్య అని సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఎమ్మెల్యే పేరుతో, అధికార పార్టీ నాయకుల పేరుతో కేటాయింపులు చేయడం సరైనది కాదని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులను రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన పేదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రచారం లేకుండా హడావిడిగా కొద్దిమంది ఎంపిక చేసిన వారితో గ్రామసభ జరపటంతో అధికార పార్టీ నాయకులతోపాటు అధికారులు సైతం లబ్ధిదారుల ఎంపికలో చేతివాటం చూపించారని ప్రచారం జరుగుతోందని అటువంటి వాటికి తావు లేకుండా చిత్తశుద్ధితో, పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారుల కేటాయింపు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం

భద్రాచలం డిసెంబర్ 7 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలపట్టణంలోఅయ్యప్ప కాలనీలోజరిగింది పట్టణ అధ్యక్షుడు దేగల శివ అధ్యక్షన నిర్ణయించడం జరిగింది ఈ కార్యక్రమానికి మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడుపాల్ రాజు, ఆహ్వానించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అల్లాడి పాల్రాజు మాట్లాడుతూ 75 సంవత్సరాలు స్వతంత్రం వచ్చినా గాని దళితుల తలరాత మారలేదని ఉదాహరణకి ఎస్సీ కమ్యూనిస్టు హాలు 42 లక్షల తోటి శాంక్షన్ అయింది మూడు సంవత్సరాలు కాలమైన ఇప్పుడు నాలుగో సంవత్సరం జరుగుతుంది కమ్యూనిటీ హాలు మొదలుపెట్టి నాలుగు సంవత్సరాలు అయినది అంత మట్టికి అది గట్టి లేదు దీని మీద జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని కాంట్రాక్టుల మీద చర్యలు తీసుకోకపోతే మాల మహానాడు



నుంచి నిరాహార దీక్షలు పెడతాము అని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో కుసుమంచి సాత్విక్ బర్ల రామకృష్ణ ,శాంతి రాజు, ఏవి రావు,శాంతిరాజు దేగల వంశి దేగల పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు ప్రారంభోత్సవం మరియు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్



డిసెంబర్ 7 (నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధివైరా మండలం రెబ్బవరం గ్రామంఈరోజు వైరా మండలంలోని పలు గ్రామాలలో సిసి రోడ్ల శంకుస్థాపనలో మరియు ప్రారంభోత్సవాలు చేస్తున్న వైరా నియోజకవర్గ అభివృద్ధి దాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన ప్రియతమ నాయకుడు శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఈ సంవత్సర కాలంలో చేసుకున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభోత్సవం చేసుకుంటూ కొత్తగా నిర్మించు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలను చేసుకుంటున్నాం ఇది కాదా ప్రజా పాలన కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజల పార్టీ ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే పార్టీ అని ఇంకా ముందు ముందు అనేక కార్యక్రమాలను చేపడతామని ప్రజలకు వివరిస్తున్నారుఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాదయాత్ర పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఆకస్మికతనికి



డిసెంబర్ 7 (నిజం చెపుతాం న్యూస్): వైరా వైరా నియోజకవర్గ పరిధిలోని జూ ల వా ర్ ు పా డ్ ు మండలంలోని సహకార సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం,కాకర్ల గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ స్థానిక అధికారుల జూలూరుపాడు ఎమ్మార్వో సొసైటీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పశువైద్య శిబిరాల ముగింపు ఈ కార్యక్రమానికి హాజరై.ఎమ్మెల్యే



భద్రాచలం డిసెంబర్ 7 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పశు సంవర్ధక శాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారి సహకారంతోపీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయంవారినేతృత్వంలోజాతీయ సేవా పథకము క్రింద 7 రోజులపాటు నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన ప్రత్యేక పశు వైద్యసిబిరాలలోభాగంగాసంబధితపశువైద్యాధికారుల సమన్వయంతో నేడు చర్ల మండలంలో నిర్వహిస్తున్న ప్రత్యేక పశువైద్యశిబిరాల ముగింపు సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన నియోజకవర్గ శాసనసభ్యులు.ప్రజానాయకులు తెల్లం వెంకటరావు,ఈ పశు వైద్యా శిబిరంలోవైద్యాధికారులు డా?? పూర్ణచందర్,డా?? శ్రీనివాస్ రెడ్డి డా??రవీంద్రనాథ్ ఠాగూర్, డా?? కిషోర్,స్థానిక మండల సంబధిత అధికారులు,మండలనాయకులు,మాజీప్రజాప్రతినిధులు,పశువైద్యకళాశాల వైద్యులు,విద్యార్థులు, శిక్షకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.